


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 01ST JUNE 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 75 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 01 జూన్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 75 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మయన్మార్‌లో భారీ పేలుడు.. 45 మంది మృతి

బ్యాంకాక్, మే 31: మయన్మార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గనుల తవ్వకం కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలను నిల్వ ఉంచిన ఓ భవనంలో ఆదివా రం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు చిన్నారులతో సహా కనీసం 45 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. చైనా సరిహద్దుకు కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నామ్‌హాకమ్ అనే ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు తీవ్రతకు ఘటనా స్థలానికి సమీపంలోని దాదాపు 100కు పైగా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం.


# హైదరాబాద్‌కు సార్‌గాడ్, సీఐబీసీ

- గ్లోబల్ ఇన్నోవేషన్, కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు సిద్ధం.. ఆహార రంగం దిగ్గజం నెస్లే జీసీసీ కూడా..
- సీఎం రేవంత్ చొరవతో కార్యరూపంలోకి గ్లోబల్ సమ్మిట్, దవోస్ ఎకనామిక్ ఫోరం ఎంవోయూలు
- జూలైలో ప్రారంభం కానున్న సీఐబీసీ జీసీసీ
- బలపడనున్న ఫిన్‌టెక్ రంగం.. 2 వేల మందికి ఉపాధి
- సార్‌గాడ్ సంస్థ పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఏరోస్పేస్, రక్షణ రంగాలకు మరింత ఊతం



హైదరాబాద్, మే 31 ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025, దవోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు-2026లో

➤ మిగతా 2వ పేజిలో..




# బెంగళూరుకే ఐపీఎల్ కిరీటం

➤ 2వ పేజిలో..

# నేడు కుమరంభీం జిల్లాకు సీఎం

- కొత్తగూడలో 25 ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం.. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లూ మంజూరు

హైదరాబాద్/ఆసిఫాబాద్/శంషాబాద్ రూరల్, మే 31: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జిల్లాలో సుమారు రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. కెరిమెరి మండలం కొరాటి పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నారు. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. అదే వేదిక నుంచి రాష్ట్రంలో రెండో విడత కింద 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు. చింతలమానేపల్లి మండలంలోని కౌటాలలో రూ.56.55 కోట్లతో ఏర్పాటు చేయనున్న 132/33 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, గుడ్లబోరి, కాపువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించే 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పనులకూ సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. వీటితో పాటు రెబ్బెన మండలం నాంబాల్‌లో రూ.6 కోట్లతో



ఏర్పాటు చేయబోయే సౌర విద్యుత్తు ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది అభివృద్ధి పనులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో రూ.18.70 కోట్లతో చేపట్టనున్న 8 అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేయనున్నారు. సభ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి చేరుకొని, అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరతారు. సభకు లక్ష మందిని తరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఖర్గేను కలిసిన సీఎం, డిప్యూటీ సీఎం

కర్ణాటకలోని గుల్బర్గాకు వెళుతూ మధ్యలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని నోవాటెల్ హోటల్‌లో బస చేసిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి



# కళకళలాడిన కాళేశ్వరం

- ఘనంగా సరస్వతి అంత్యపుష్కరాలు.. భారీగా తరలివచ్చిన భక్తులు
- నేటితో ముగియనున్న పుష్కరాలు

భూపాలపల్లి, మే 31 త్రివేణి సంగమ క్షేత్రం.. భక్తజన సంద్రమైంది. పుష్కరాల్లో భాగంగా 11వ రోజు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ, ఏపీలతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా వచ్చి పుష్కరస్నానం ఆచరించి పునీతులయ్యారు. ఆధ్యాత్మిక వేత్త, కొల్చారం పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి హాజరై పుష్కర స్నానం ఆచరించి సరస్వతి నదికి ప్రత్యే...


➤ మిగతా 2వ పేజిలో..

# అంకితభావంతో పనిచేస్తే సామాన్య కార్యకర్త కూడా సీఎం కావచ్చు: డీకే



బెంగళూరు, మే 31: 'పార్టీ కోసం ప్రాణం పెట్టి, అంకితభావంతో పని చేసే ఏ సామాన్య కార్యకర్త అయినా భవిష్యత్తులో ముఖ్యమంత్రి కావచ్చని కర్ణాటక కాంగ్రెస్ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పారు. కాంగ్రెస్ శాసనసభా పక్షం (జుూ) నేతగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన, ఇవాళ (ఆదివారం) బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తన రాజకీయ ప్రయాణం గురించి డీకే శివకుమార్ మాట్లాడుతూ, 'నేను 1979-80 కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. ఒక సాధారణ విద్యార్థి నాయకుడిగా నా ప్రస్థానం మొదలైంది. ప్రతి స్కూల్, కాలేజీ నుంచి యువతను, కార్యకర్తలను పార్టీ వైపు నడిపించాను. ఈ రోజు నేను ఈ స్థాయికి రావడం కాంగ్రెస్ శ్రేణులందరికీ సంతోషాన్నిచ్చే విషయం. కష్టపడే గుణం ఉంటే నాలాంటి సామాన్య

➤ మిగతా 2వ పేజిలో..



# పాక్ కుట్ర.. ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి టెలికం సిగ్నల్స్

హైదరాబాద్, మే 31 భారత్‌లోకి ఉగ్రవాదుల చొరబాట్లను ప్రేరేపించే పాక్ వారికి సాయంగా అక్రమ టెలికం సిగ్నల్స్‌ను ప్రసారం చేస్తోంది. భారత నిఘా వర్గాలకు చిక్కకుండా సమాచార మార్పిడిలో సాయపడేందుకు ఈ సిగ్నల్స్‌ను భారత్‌లోకి ప్రసారం చేస్తోందని అధికారులు జాతీయ మీడియాకు తెలిపారు. ఇవి జమ్మూ వరకూ చొచ్చుకొస్తున్నట్టు చెప్పారు.ఈ దిశగా నియంత్రణ రేఖకు అత్యంత సమీపంలో వ్యూహాత్మక ప్రాంతాల్లో పాక్ సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేసుకుంది. వీటి ద్వారా ప్రసారమయ్యే సిగ్నల్స్ జమ్మూలోని జైళ్ల వరకూ

➤ మిగతా 2వ పేజిలో..



# 13 నెలల్లో లక్ష ఇళ్లు పూర్తి

- నేడు రెండోవిడత ఇళ్లకు సీఎం శ్రీకారం
- దేవుళ్లు, మతాల పేరిట కొన్ని పార్టీల రాజకీయాలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఖమ్మం రూరల్, మే 31 ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన 13 నెలల్లోనే దాదాపు లక్ష ఇళ్లు పూర్తి చేశామని.. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద గృహ విప్లవమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థికసాయంతో భారీ ఎత్తున చేపట్టిన

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు కుమరంభీం జిల్లాకు సీఎం

నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, సంపత్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ కూడా ఖర్గేను కలిశారు. రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టనున్న నేపథ్యంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై తీసుకున్న నిర్ణయాలను ఖర్గేకు మహేశ్‌గౌడ్ వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని బూత్ స్థాయి ఏజెంట్లకు బుద్ధవనంలో త్వరలో శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరగా ఖర్గే సానుకూలంగా స్పందించారు. ధాన్యం సేకరణలో కేంద్రం సహకరించడం లేదని, దశలవారీగా నిరసన వ్యక్తం చేస్తామని రేవంత్ చెప్పినట్లు తెలిసింది. రేవంత్ సర్కారు పాలనపై ఖర్గే సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించాయి.

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో దేశంలోనే నంబర్1

రాష్ట్రంలో నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు' భవిష్యత్తులో దేశ విద్యా వ్యవస్థలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెడతాయని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన విద్యా విధ్వంసాన్ని సరిదిద్ది, విద్యా వికాస పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం నడుం బిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. పాఠశాల విద్యలో తెలంగాణ పనితీరు గణనీయంగా మెరుగుపడిందని 'పర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్' (పీజీఐ)లో కేంద్ర విద్యాశాఖ పేర్కొనడంపై రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "అభివృద్ధికి తొలి కొలబద్ద విద్యే. పేదరికాన్ని నిర్మూలించి, సమాజాన్ని జాగృతం చేయగల శక్తి ఒక్క విద్యకే ఉంది. అందుకే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యాశాఖ బాధ్యతలను నేనే స్వయంగా తీసుకున్నా" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే సామాన్య కార్యకర్త కూడా సీఎం కావచ్చు: డీకే

కార్యకర్త ఎవరైనా సీఎం కావచ్చు' అని కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

మరోవైపు, మూడు సంవత్సరాల పాటు కర్ణాటక ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన డీకే శివకుమార్, జూన్ 3న మధ్యాహ్నం బెంగళూరులోని లోక్ భవన్‌లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 28న సిద్ధరామయ్య స్వచ్ఛందంగా రాజీనామా చేయడంతో, మే 30న శివకుమార్ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి కోరుతూ లేఖ సమర్పించిన సంగతి తెలిసిందే.

### విరాట్ కోహ్లీ, ఆర్‌సీబీకి డీకే శుభాకాంక్షలు

రాజకీయాలతో పాటు క్రీడలపై తనకున్న ఆసక్తిని డీకే శివకుమార్ చాటుకున్నారు. ఐపీఎల్ (ఖూా) ఫైనల్ మ్యాచ్ జరుగుతున్న తరుణంలో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 'ఈ ఏడాది కూడా విరాట్ కోహ్లీ అద్భుతంగా ఆడారు. కర్ణాటక ప్రజల తరపున, కోట్లాది మంది ఆర్‌సీబీ అభిమానుల తరపున, కర్ణాటక ప్రభుత్వం తరపున నేను అతనికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.' అన్నారు.

## పాక్ కుట్ర.. ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి టెలికం సిగ్నల్స్

చేరుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కశ్మీర్‌లోని పర్వత ప్రాంతాలు ఈ సిగ్నల్స్‌ను అడ్డుకుంటున్నప్పటికీ జమ్మూ మైదాన ప్రాంతాల మీదుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ సిగ్నల్స్ భారత్‌లోకి చొచ్చుకొస్తున్నాయి. ఈ టవర్స్‌లో ప్రామాణిక జీఎస్ఎమ్ టెక్నాలజీకి బదులు సీడీఎమ్ఏ సాంకేతికతను వాడారని భారత అధికారులు చెప్పారు. స్మార్ట్ ఫోన్స్, రేడియో సెట్స్ అనుసంధానించి ఎన్‌క్రిప్టెడ్ విధానంలో సమాచారం పంపించే వైఎస్-ఎమ్ఎస్ సర్వీసుకు (చైనా తయారీ వ్యవస్థ) అనువుగా ఈ టవర్స్‌ను పాక్ ఏర్పాటు చేసిందని చెబుతున్నారు. ఫలితంగా భారతీయ సిగ్నల్స్, సిమ్ కార్డుల అవసరం లేకుండానే పాక్ హ్యాండ్లర్లు భారత్‌లోని ఉగ్రవాదులతో సంప్రదింపులు జరుపుతారని చెబుతున్నారు. అంతర్జాతీయ టెలికం నిబంధనల ప్రకారం, ఒక దేశానికి చెందిన సెల్యులర్ సిగ్నల్స్ సరిహద్దు దాటి 500 మీటర్లకు మించి పొరుగు దేశంలోకి వెళ్లకూడదు. అయితే, భారత్‌లోని కథువా, రాజౌరీ, పూంఛ్ వంటి సరిహద్దు జిల్లాలతో పాటు జమ్మూ నగరానికి ఉత్తరాన 15 కిలోమీటర్ల దూరంలోని కోట్‌బాల్వాల్ జైలు వరకూ పాక్ సిగ్నల్స్ ఆనవాళ్లను గుర్తించామని అధికారులు చెప్పారు. అక్రమ సిగ్నల్స్‌ను అడ్డుకునేందుకు జైళ్ల వద్ద ఉన్న కొన్ని జామర్లు ఈ సిగ్నల్స్‌ను అడ్డుకోలేకపోతున్నాయని అధికారులు తెలిపారు. వీటిని అడ్డుకునే కొత్త తరం జామర్ల అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే, 2019-20 పాక్ చేసిన ఇలాంటి ప్రయత్నాలను భారత్ దీటుగా ఎదుర్కొందని చెప్పారు. ప్రస్తుతం పాక్ ప్రయత్నాలకు అదే గతి తప్పదని చెప్పారు.

## 13 నెలల్లో లక్ష ఇళ్లు పూర్తి

ఈ పథకంతో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఇది గృహ నిర్మాణ కార్యక్రమమే కాకుండా.. సీఎం రేవంత్ నాయకత్వంలో మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, వీటిలో ఇప్పటివరకు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, ఒకటి రెండు నెలల్లో మరో రెండు లక్షల ఇళ్లు పూర్తికాబోతున్నాయని తెలిపారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కెరిమర మండలంలోని కొరారి గ్రామంలో రెండో విడత కింద 2.50 లక్షల ఇళ్లను సీఎం రేవంత్ ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కొత్తగూడలో సామూహిక గృహప్రవేశంలో సీఎం పాల్గొంటారని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు. కాగా, వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్లు మంజూరై ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయడానికి... 2023లో గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరై పూర్తి చేసుకోలేకపోయిన వారికి...రెండో విడతలో ఆర్థికసాయాన్ని అందిస్తామన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్రం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగిస్తున్నాయన్నారు. తెలంగాణ మాత్రం పేదవాడి ఇల్లు - ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో సొంత నిధులనే ఖర్చు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి రూ.5 లక్షల సాయం అందిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి పొంగులేటి ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురంలో రూ.5.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే.. రూ.25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని తెలిపారు. అన్ని రకాల పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతోపాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేస్తున్నామన్నారు. దేవుళ్లు, మతాల పేరిట కొన్ని పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# బెంగళూరుకే ఐపీఎల్ కిరీటం

- ఆర్సీబీ డబుల్ డిలైట్..
- ఫైనల్లో గుజరాత్‌పై ఘన విజయం
- సత్తా చాటిన బౌలర్లు,కింగ్ కోహ్లీ

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరోసారి అద్భుతం చేసింది.! ఐపీఎల్‌లో అద్వితీయ ప్రదర్శనతో జూలు విదిల్చింది! అసమాన పోరాట పటిమతో మెగా టోర్నీలో రెండోసారి విజేతగా నిలిచింది. తొలి కప్పు కోసం ఏకంగా 18 ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసిన ఆ జట్టు.. రెండో ట్రోఫీని మాత్రం మరొక్క ఏడాదిలోనే సగర్వంగా ముద్దాడింది. గతేడాది విజయోత్సవాల విషాదం ఏడాదంతా వెంటాడుతున్నా, డిఫెండింగ్ చాంపియన్‌గా సొంతగడ్డ 'చిన్నస్వామి'లో ఫైనల్ ఆడే అవకాశం కోల్పోయినా బెంగళూరు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. గుజరాత్ టైటాన్స్‌తో నరాలు తెగే ఉత్కంఠ తప్పదనుకున్న టైటిల్ పోరును.. తమ కసి, పట్టుదలతో పూర్తిగా ఏకపక్షం చేసింది. తొలి నాలుగు ఓవర్లలోనే ఓపెనర్లను పెవిలియన్‌కు పంపి ప్రత్యర్థి నడ్డి విరిచిన బౌలర్లు మ్యాచ్‌ను వన్ సైడ్ చేశారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్ ఖతర్నాక్ ఆరంభం ఇవ్వగా.. దానికి ఛేజ్ కింగ్ విరాట్ కోహ్లీ తన బ్యాట్ పవర్‌ను జత చేశాడు. బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరాట్ సృష్టించిన విధ్వంసంతో ఆ చిన్న టార్గెట్‌ను ఆర్సీబీ ఆడుతూ పాడుతూ ఛేదించింది.

లీగ్ దశ నుంచి సమష్టిగా కదం తొక్కుతూ టాపర్‌గా నిలిచిన బెంగళూరు అదే జోరును ఫైనల్లోనూ కొనసాగిస్తూ మెగా లీగ్‌లో టైటిల్‌ను విజయవంతంగా నిలబెట్టుకున్న మూడో జట్టు ముంబై, సీఎస్కే సరసన సగర్వంగా నిలిచింది. ఒకప్పుడు కప్పుల కరువుతో విమర్శలు ఎదుర్కొన్న చోటే సింహంలా గర్జించి.. వరుసగా రెండో ఏడాది విజేతగా అవతరించింది. తమను ఆరాధించే కోట్లాది మంది అభిమానుల ఆనందాన్ని రెండింతలు చేసింది.

అహ్మదాబాద్: బెంగళూరు మరోసారి చాంపియన్ అయింది. టోర్నీ ఆరంభం నుంచే అదరగొడుతూ.. లీగ్ టాపర్‌గా నిలిచిన ఆ జట్టునే ఐపీఎల్ కిరీటం వరించింది. తమ మాదిరిగా రెండో ట్రోఫీ వేటలో ఉన్న మాజీ విజేత గుజరాత్ టైటాన్స్ దాని సొంతగడ్డపై చిత్తు చేసింది. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ ఫైట్‌లో తమకు మద్దతుగా ఎరుపు వర్ణం జెండాలు, జెర్సీలతో నిండిన నరేంద్ర మోదీ స్టేడియంలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెప్పించిన బెంగళూరు 5 వికెట్ల తేడాతో గుజరాత్‌ను ఓడించి టైటిల్ నిలబెట్టుకుంది. తొలుత రసిఖ్ సలామ్ దార్ (3/27), భువనేశ్వర్ (2/29), హేజిల్‌వుడ్ (2/37) బుల్లెట్లలాంటి బంతులు వేయడంతో గుజరాత్ 20 ఓవర్లలో 155/8 స్కోరు మాత్రమే చేసింది. వాషింగ్టన్ సుందర్ (37 బంతుల్లో 5 ఫోర్లతో 50 నాటౌట్) ఫిఫ్టీతో పోరాడాడు. అనంతరం కింగ్ కోహ్లీ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 నాటౌట్) ముందుండి నడిపించడంతో చిన్న లక్ష్యాన్ని ఆర్సీబీ 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) రాణించాడు. కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

### టాప్ ఢమాల్.. ఆదుకున్న సుందర్

ఆతిథ్య గుజరాత్ బ్యాటింగ్‌కు గుండెకాయలాంటి ఓపెనర్లను ఆరంభంలోనే వెనక్కుపంపిన ఆర్సీబీ బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో సక్సెస్ అయ్యారు. టాస్ నెగ్గి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ పాటిదార్ నిర్ణయానికి పూర్తి న్యాయం చేశారు. రెడ్, బ్లాక్ సాయిల్‌తో కూడిన పిచ్‌ను అర్థం చేసుకొని సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేశారు. మూడో ఓవర్లో హేజిల్‌వుడ్ 141 కి.మీ వేగంతో సంధించిన షార్ట్ పిచ్ బాల్‌ను కెప్టెన్ గిల్ (10) పుల్ షాట్ ఆడబోయి పాటిదార్‌కు చిక్కగా.. తర్వాతి ఓవర్లోనే భువనేశ్వర్ బౌన్సర్‌ను వెంటాడిన సుదర్శన్ (12) కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు 26 పరుగులకే డగౌట్ చేరిన తర్వాత టైటాన్స్ పుంజుకోలేకపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన నిశాంత్ (20).. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు, రసిఖ్ బౌలింగ్‌లో ఓ బౌండరీతో పవర్ ప్లేను 45/2తో ముగించాడు. కానీ, ఫీల్డింగ్ మారిన తర్వాత స్పిన్నర్ కృనాల్, పేసర్లు రసిఖ్, దఫీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. వరుసగా ఆరు ఓవర్లలో ఒక్క బౌండరీ కూడా ఇవ్వలేదు. రసిఖ్ వేసిన ఎనిమిదో ఓవర్లో భారీ షాట్‌కు ట్రై చేసిన నిశాంత్.. లైన్ వద్ద పడిక్కల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో సుందర్ ఇన్నింగ్స్‌ను సరిచేసే బాధ్యత తీసుకోగా.. బంతితో పరుగు కూడా చేయలేకపోతున్న బట్లర్ (19)ను కృనాల్ స్టంపౌట్ చేయడంతో గుజరాత్ 73/4తో మరింత డీలా పడింది. కొత్తగా క్రీజులోకి వచ్చిన అర్షద్ ఖాన్ (15) రెండు సిక్సర్లు, సుందర్ రెండు ఫోర్లు కొట్టి ఇన్నింగ్స్‌కు చలనం తెచ్చే ప్రయత్నం చేశారు. కానీ, ఆర్సీబీ బౌలర్లు అస్సలు తగ్గలేదు. 15వ ఓవర్లో రసిఖ్ పట్టిన క్యాచ్‌తో అర్షద్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేయగా.. హిట్టర్ తెవాటియా (7) నిరాశపరిచాడు. అయితే, చివర్లో సుందర్ విలువైన రన్స్ అందించాడు. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అతను రెండు ఫోర్లు, హోల్డర్ (7) ఓ బౌండరీ రాబట్టడంతో 16 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్లో సిక్స్ కొట్టిన రషీద్ ఖాన్ (7) వెంటనే ఔటైనా ఆఖరి బాల్‌కు సింగిల్ తీసిన సుందర్ ఫిఫ్టీ పూర్తి చేసుకొని జట్టుకు గౌరవప్రద స్కోరు అందించాడు.

### ఆడుతూ పాడుతూ..

బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు కట్టడి చేసిన పిచ్‌పై కింగ్ కోహ్లీ బ్యాట్‌తో చెలరేగడంతో ఛేదనలోనూ ఆర్సీబీ హవానే నడిచింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన వెంకటేశ్ ఉన్నది కొద్దిసేపే అయినా ఫుల్ ఇంపాక్ట్ చూపెట్టాడు. తొలి ఓవర్లోనే కాలి కండరాలు పట్టేయడంతో కుంటుతూ కనిపించిన వెంకీ.. భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. రబాడ వేసిన రెండో ఓవర్లో మూడు ఫోర్లు, సిక్స్‌తో 18 రన్స్ పిండుకున్నాడు. మరో ఎండ్‌లో కోహ్లీ తన మార్కు స్టయిలిష్ షాట్లతో అలరించాడు. సిరాజ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు రాబట్టిన అతను రబాడ వేసిన నాలుగో ఓవర్లో 4, 4, 6,4తో స్టేడియాన్ని హోరెత్తించాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఓ సిక్స్ కొట్టిన వెంకీ ఇంకో షాట్‌కు ట్రై చేసి క్యాచ్ ఇవ్వడంతో తొలి వికెట్‌కు 62 రన్స్ భాగస్వామ్యం ముగిసింది.

వన్‌డౌన్‌లో వచ్చిన పడిక్కల్ (1)ను రబాడ వెంటనే ఔట్ చేసినా ఆరో ఓవర్ చివరి బాల్‌కు సిక్స్ కొట్టిన కోహ్లీ పవర్ ప్లేను 70/2తో ముగించాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (15) ఓ సిక్స్, ఫోర్‌తో దూకుడు చూపడంతో ఆర్సీబీ ఈజీగా గెలిచేలా కనిపించింది. కానీ, తొమ్మిదో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన స్పిన్నర్ రషీద్ నాలుగు బంతుల తేడాలో పాటిదార్‌ను బౌల్డ్, కృనాల్ పాండ్యా (2)ను ఎల్బీ చేసి జీటీ శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, అప్పటికే క్రీజులో కుదురుకున్న కోహ్లీ ప్రత్యర్థికి ఎలాంటి చాన్స్ ఇవ్వలేదు. 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్న విరాట్.. టిమ్ డేవిడ్ (24) తోడుగా లక్ష్యాన్ని కరిగించాడు. మూడు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టిన డేవిడ్ గెలుపు ముంగిట వెనుదిరిగినా.. జితేశ్ (11నాటౌట్) తోడుగా కోహ్లీ లాంఛనం పూర్తి చేశాడు. అర్షద్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్, సిక్స్‌తో మ్యాచ్ ముగించడంతో ఆర్సీబీ సంబరాలు మొదలయ్యాయి.

3 ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచిన మూడో టీమ్ ఆర్సీబీ. గతంలో చెన్నై(2010, 11), ముంబై(2019, 20) ఈ ఘనత సాధించాయి.

3 ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన మూడో కెప్టెన్‌గా రజత్ పాటిదార్. ధోనీ(చెన్నై), రోహిత్‌శర్మ(ముంబై) ముందున్నారు.

2 ఐపీఎల్ ఫైనల్లో తక్కువ(25) బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన రెండో బ్యాటర్ కోహీ. రైనా, వార్నర్, వెంకటేశ్ అయ్యర్ (24 బంతుల్లో)
ముందంజలో ఉన్నారు.

8 గత ఎనిమిది ఐపీఎల్ సీజన్లలో క్వాలిఫయర్-1లో గెలిచిన జట్టే టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది.

1 ఒక సీజన్‌లో ఒకే టీమ్‌లో ఇద్దరు బ్యాటర్లు 700కు పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి. గుజరాత్ ఓపెనర్లు గిల్(732), సాయి సుదర్శన్(722) ఈ ఫీట్ సాధించారు.

## మహారాష్ట్ర కల్తీ మద్యం ఘటన.. 24కు చేరిన మృతులు..

హైదరాబాద్ మే 31 మహారాష్ట్రలో సంచలనం సృష్టించిన పుణె కల్తీ మద్యం ఘటనలో మృతుల సంఖ్య 24కు చేరింది. కల్తీ మద్యం సేవించి 24 మంది ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన 21 మంది అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అధికారుల దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు 22 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. భీవండీ కేంద్రంగా నకిలీ మద్యం తయారీ, సరఫరా నెట్‌వర్క్ కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు నిర్వహించింది. దాడుల్లో మొత్తం 4,480 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారీ, నిల్వ కేంద్రాలను గుర్తించి తనిఖీలు చేస్తున్నారు. ప్రాథమిక విచారణలో స్థానికంగా కల్తీ మద్యం మాఫియా కార్యకలాపాలపై ముందస్తు సమాచారం సేకరించడంలో, వారిపై తక్షణ చర్యలు తీసుకోవడంలో స్థానిక పోలీసులు పూర్తిగా విఫలమైనట్లు తేలింది. ఈ కారణంగానే సంబంధిత అధికారులపై సస్పెన్షన్ వేటు పడినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. నకిలీ మద్యం విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను కూడా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితుల బంధువులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కళకళలాడిన కాళేశ్వరం

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు మహారుద్ర హోమం నిర్వహించారు. జెన్‌కో సీఎండీ కృష్ణభాస్కర్ పుష్కరస్నానం అనంతరం ఆలయంలో పూజలు చేశారు. పదో రోజు వరకు 5వేల నుంచి 30వేల వరకు వచ్చిన భక్తులు ఆదివారం ఒక్కసారిగా లక్షకు పెరగడంతో కాళేశ్వరం కళకళలాడింది. కాగా, సరస్వతీ అంత్య పుష్కరాలు సోమవారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఆదివారం కాళేశ్వరం చేరుకున్నారు. అధికారులు, వేద పండితులతో సమావేశమై ముగింపు కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు.

## హైదరాబాద్‌కు సార్‌గాడ్, సీఐబీసీ

వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు కార్యరూపంలోకి వస్తున్నాయి. ప్రఖ్యాత విదేశీ సంస్థలు సార్‌గాడ్, సీఐబీసీ హైదరాబాద్‌కు వస్తున్నాయి. గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ (జీఐసీ) గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను ఏర్పాటు చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నాయి. ఆహార రంగ దిగ్గజం నెస్లే కూడా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు కోసం సిద్ధమవుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహకాలు, రాయితీలతో భారీ స్థాయిలో పెట్టుబడులు సాకారమవుతున్నాయి.

### సీఐబీసీతో బ్యాంకింగ్ రంగం బలోపేతం

ప్రపంచంలోని బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగంలోని ప్రముఖ సంస్థల్లో ఒకటైన సీఐబీసీ (కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్) జూలైలో హైదరాబాద్‌లో తమ జీసీసీని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే జేపీ మోర్గాన్, గోల్డ్‌మన్ శాక్స్, వెల్స్ ఫార్గో, యూబీఎస్, వాంగార్డ్, హెచ్ఎ?సబీసీ, బార్‌క్లేస్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, డాయిచ్ బోర్స్ వంటి ప్రపంచ స్థాయి ఆర్థిక సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వాటికి సీఐబీసీ తోడు అవుతుండటంతో తెలంగాణలో బ్యాంకింగ్, ఫిన్‌టెక్ రంగం మరింత బలోపేతం కానుంది. ప్రపంచ స్థాయి ఆర్థిక సంస్థల పెట్టుబడులతో హైదరాబాద్‌కు విశ్వసనీయత పెరిగి, అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా ఎదుగుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. సీఐబీసీ జీసీసీలో రెండు వేల మందికిపైగా ఉద్యోగులు పనిచ్చేస అవకాశం ఉందని ఆ కంపెనీ వర్గాల సమాచారం. ముఖ్యంగా బ్యాంకింగ్ టెక్నాలజీ, డిజిటల్ సేవలు, డేటా విశ్లేషణ, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, సైబర్ భద్రత, ఆర్థిక సేవల నిర్వహణకు సంబంధించి ఉద్యోగాలు లభిస్తాయని అంటున్నారు. ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఫైనాన్స్, డేటా అనలిటిక్స్ చదివిన యువతకు ఇది మంచి అవకాశమని చెబుతున్నారు.

### సార్‌గాడ్‌తో ఏరోస్పేస్ రంగానికి ఊపు

ఏరోస్పేస్, ఆధునిక ఇంజనీరింగ్, తయారీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన అమెరికాకు చెందిన 'సార్‌గాడ్' సంస్థ కూడా హైదరాబాద్‌లో తమ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ (జీఐసీ) ఏర్పాటుకు సిద్ధమైంది. ఆ సంస్థ ప్రతినిధులు ఇటీవల దవో?సలో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు- 2026లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయి.. తెలంగాణలో రూ.1000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దానికి అనుగుణంగా హైదరాబాద్‌లో జీఐసీ ఏర్పాటుకు సార్‌గాడ్ చర్యలు ప్రారంభించింది. దీంతో హైదరాబాద్ ఏరోస్పేస్, రక్షణ రంగాలకు మరింత ఊపువస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. నగరం రక్షణ, అంతరిక్ష సంస్థలకు కేంద్రంగా మారుతోందని పేర్కొంటున్నాయి.

### వేగంగా నెస్లే జీసీసీ ఏర్పాటుకు చర్యలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార, పానీయాల సంస్థల్లో ఒకటైన 'నెస్లే' కూడా హైదరాబాద్‌ను తమ నూతన కేంద్రంగా ఎంపిక చేసుకుంది. ఇక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించేందుకు వేగంగా చర్యలు చేపట్టినట్టు తెలిసింది. నెస్లే రాకతో ఉద్యోగ అవకాశాలతోపాటు ఆహార ప్రాసెసింగ్, ఎఫ్ఎంసీజీ రంగాలకు ప్రయోజనమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# ఉద్యమకారుల హామీలు వెంటనే అమలు చేయాలి

- జూన్ 2న హుస్నాబాద్‌లో మహా ర్యాలీ
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తోంది.మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 31/ అక్షరం న్యూస్:-

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో రెండేళ్లుగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని జేఏసీ మండల చైర్మన్ డ్యాగల సారయ్య ఆరోపించారు.ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారులు అమరవీరులకు నివాళులర్పిస్తూ తెలంగాణ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యమకారుల నిరంతర పోరాటాలు ఒత్తిళ్ల ఫలితంగానే ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఆ కమిటీలో రాజకీయ నాయకులకు చోటు కల్పించడం వల్ల పనితీరు మందగించిందని విమర్శించారు.రాజకీయ జోక్యం పెరగడంతో పైరవీలు అధికమై, నిజమైన ఉద్యమకారులు గుర్తింపుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీని వెంటనే పునర్వ్యవస్థీకరించి.రిటైర్డ్ జడ్జిని కన్వీనర్‌గా నియమించాలని సభ్యులుగా అసలైన ఉద్యమకారులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను చేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. పోలీసు కేసులతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులందరికీ గుర్తింపు కల్పించాలని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి, యువ ఉద్యమకారులకు ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అనారోగ్యంతో మృతిచెందిన ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 2న హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఉదయం 9 గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మంత్రికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదరి శ్రీనివాస్, చెప్యాల ప్రకాష్, మండల సురేందర్, రాగం రమేష్, మేకల సమ్మయ్య, మాడుల అశోక్, సాతూరి ప్రశాంత్, సాతూరి ప్రవీణ్, రేన రమేష్, కొంగల రాంచంద్రారెడ్డి, బొల్లంపెల్లి రమేష్, కొత్తగట్టు రజనీకాంత్, పార్నందుల జయేందర్, పెట్టం కుమారస్వామి, తాళ్లపెల్లి ప్రభాకర్, గంగారపు రాజు, చిదురాల లింగమూర్తి, రేనుకుంట్ల భిక్షపతి, మాడుగుల రాంకుమార్, ఎదులాపురం మొగిలి, నల్లగొండ రాజు, సిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బని సేవలు గణనీయం

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 31 అక్షరం న్యూస్:

సెంటనరీ కాలనీకి చెందిన సబ్బని తిరుపతి సేవలు గణనీయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఆదివారం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ఉద్యోగి సబ్బని తిరుపతి-రాధ పదవీ విరమణ మహోత్సవంలో మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 39 సంవత్సరాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలు పనిచేసి పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉన్నప్పటికీ, ఉద్యోగంలో ఇది తప్పదన్నారు.ఈ సందర్భంగా తిరుపతి సింగరేణి సంస్థకు చేసిన సేవలను మధూకర్ కొనియాడారు. రెండవ ఇన్నింగ్స్ సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ అనేది కొత్త జీవితానికి నాంది అని, సమాజ సేవలో కొనసాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,దుబ్బక. సత్య రెడ్డి, మొల్మూరి శ్రీనివాస్, గౌతమ్ శంకరయ్య, చేల్కల జవహర్,బుద్దే ఉదయ్, తన్నీరు ప్రదీప్, పాలేటి రవి,ఇజ్జగిరి సంపత్, ముక్కెర.శంకర్ పాల్గొన్నారు.

## కల్వచర్ల గ్రామ సమస్యల పరిష్కారానికి మంత్రులకు వినతి

- బస్టాండ్ నిర్మాణం, గీత కార్మికులకు నష్టపరిహారం, సర్క్యూట్ బస్సు ఏర్పాటు కోరిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 31 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర మంత్రులను కలిసిన కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు.ఇటీవల రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో గ్రామ బస్టాండ్ తొలగించబడటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రులను కోరారు.అలాగే ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామ పరిసర ప్రాంతాల్లో సుమారు 500 ఈత, తాటి చెట్లు దగ్ధమై గీత కార్మికులు ఉపాధి కోల్పోయారని వివరించారు. బాధితులకు తగిన నష్టపరిహారం అందజేయడంతో పాటు హరితహారం కార్యక్రమంలో భాగంగా కొత్త మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో కల్వచర్ల -- కమాన్‌పూర్ -- జూలపల్లి -- సెంటినరీ కాలనీ మార్గంలో సర్క్యూట్ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందిస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఉత్తమ ఉద్యోగుల ఎంపిక





మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 31/ అక్షరం న్యూస్ -:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 2 న మందమర్రి ఏరియాలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధిలో, ఉత్పత్తి సాధనలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మందమర్రి ఏరియా నుండి ఇద్దరు ప్రతిభావంతులైన ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. కేకే ఓసీపీ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ అండ్ ఎం)గా విధులు నిర్వహిస్తున్న డి.సంతోష్ కుమార్ కార్పొరేట్ స్థాయి ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఆయన అందించిన విశేష సేవలకు గాను ఈ ఘన సన్మానం దక్కనుంది. మందమర్రి ఏరియా స్థాయి ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా కాసిపేట-02 ఇంక్లైన్ లో ఎస్.డి.ఎల్/ఎల్.హెచ్.డి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. రాజ్‌కుమార్ ఎంపికయ్యారు. గనిలో ఆయన చూపిన ప్రతిభ, నిబద్ధతను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేయనున్నారు.జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఉన్నతాధికారుల సమక్షంలో వీరికి ఈ పురస్కారాలను అందజేసి, ఘనంగా సన్మానించనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు తోటి ఉద్యోగులు, అధికారులు ముందస్తు అభినందనలు తెలియజేశారు.

## స్వర్గీయ కాక వెంకటస్వామి -- కళావతమ్మ పేరిట సేవా కార్యక్రమాలు

- రెండు నెలలు కొనసాగిన మజ్జిగ అన్నం పంపిణీ
- పేదలకు అన్నదానం చేసిన బండి సదానందం యాదవ్.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ మే 31/ అక్షరం న్యూస్ -:

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాక వెంకటస్వామి, కళావతమ్మ ల పేర్లతో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రతి రోజు పట్టణంలో మంచినీటి పంపిణీ, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగు అన్నం పంపిణీ కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తూ రెండు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ కాక వెంకటస్వామి, కళావతమ్మ ల సేవా స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించడం ఆనందంగా ఉందన్నారు. జూన్ నెలాఖరు వరకు ఈ సేవా కార్యక్రమాలను ఇదే విధంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. మందమర్రి పట్టణ ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మన్, రాయబారపు కిరణ్, దుర్గం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 31/ అక్షరం న్యూస్ -:

అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకం ఎగరవేయడం ఆనవాయితీ కాబట్టి కాంగ్రెస్ సేవాదళ్ మందమర్రి పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హఫీజ్, మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, సేవాదళ్ ఉపాధ్యక్షులు ఆలం శంకర్, కార్యదర్శి శివ కృష్ణ, పట్టణ కమిటీ నాయకులు వనం నర్సయ్య, బుర్ర ఆంజనేయులు, రాచర్ల గణేష్, బేర వేణుగోపాల్, కొక్కుల మధు, మైనారిటీ సీనియర్ నాయకులు చోటే మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర రాజు, ఎం.డి షరీఫ్, మంకు రమేష్, రంజిత్ గౌడ్, రాం రాజేష్, పానుగంటి లక్ష్మణ్, సోషల్ మీడియా ఇంఛార్జ్ ముడారపు శేఖర్, యూత్ నాయకులు మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, ఓరుగంటి సురేందర్, వడ్లూరి సునీల్, కిరణ్, సతీష్, శ్రావణ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ జనరల్ బాడీ సమావేశం



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ మే 31/ అక్షరం న్యూస్ -:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) మందమర్రి ఏరియా జనరల్ బాడీ సమావేశం ఆదివారం యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి పర్యవేక్షకులుగా ఏబీకేఎంఎస్-బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్ హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, జూన్ 7న భూపాలపల్లిలో జరగనున్న 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య 2026-28 కాలానికి శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ప్రకటించారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 12వ వేజ్ బోర్డు అమలుకు బీఎంఎస్ ప్రత్యేక కృషి చేస్తోందని, జూలై 1 నుంచి కొత్త వేజ్ బోర్డు అమల్లోకి రానున్న నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం వెంటనే కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని, కొత్త బొగ్గు గనుల ప్రారంభానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. గతంలో అమలులో ఉన్న కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని కూడా కోరారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడిగా గుర్రం ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా చెట్టి వీరన్న, కోశాధికారిగా జి. యతిపతి, సారంగపాణి ప్రధాన కార్యదర్శి నిర్వహణలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు, ఐలవేణి శ్రీనివాస్, మంద రజినీకాంత్, కాశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాస్, మంద కిషోర్, జి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లిలో బీరయ్య కామరది కళ్యాణ మహోత్సవం

- పూజలు చేసిన మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/మే31/అక్షరం న్యూస్ -:

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో బీరయ్య కామరది కళ్యాణ మహోత్సవంలో చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పాల్గొని పూజలు చేశారు. ఎర్రగుంటపల్లి గ్రామ ఆచారం లో భాగంగా మాజీ విప్ నల్లాల ఓదెలు గ్రామ బీరయ్య కామరది కళ్యాణ మహోత్సవంలో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని చెన్నూరు ప్రాంత ప్రజలు మరియు నియోజకవర్గ శ్రేయోభిలాషుల ప్రోత్సాహితం వల్లే ఈరోజు మహోత్తనమైన స్థాయిలో ఉన్నానని ప్రజలందరికీ సేవకై ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రాంత మరియు పరిసర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్

- మంథని బస్టాండ్ రీనోవేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 31 (అక్షరం న్యూస్):

మంథని బస్టాండ్ రీనోవేషన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు సంక్షేమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రోడ్లు--భవనాల శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఆదివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ , రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న సమక్షంలో నాయకులు మంత్రులను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్, నరేష్ యాదవ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 31/ అక్షరం న్యూస్ -:

మందమర్రి మండల కేంద్రంలో బొక్కలగుట్ట గ్రామంలోనీ బుషముఖ బాలాజీ పర్వత ప్రాంతంలో ప్రతి పౌర్ణమి రోజున 17 వ గిరి ప్రదక్షణ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ స్వామిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బలికొండ కిషన్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఇతర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కడారి జీవన్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య

- గ్రామ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం
- సానుకూలంగా స్పందించిన మంత్రి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 31 (అక్షరం న్యూస్):

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఆదివారం రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి సమీపంలో జరుగుతున్న బ్లాస్టింగ్ కార్యకలాపాల వల్ల తీవ్ర దుమ్ము కాలుష్యం ఏర్పడటంతో పాటు ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని త్వరితగతిన సేకరించి నష్టపరిహారం చెల్లించడంతో పాటు పునరావాస కేంద్రానికి తరలించాలని కోరారు. అలాగే టెంపరరీ నెంబర్లు కేటాయించిన ఇండ్లకు, ఎస్సారెస్పీ కెనాల్‌కు ఆనుకుని ఉన్న ఇండ్లకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ సేకరిస్తున్న వ్యవసాయ భూములతో పాటు ఇతర భూములకు కూడా పట్టాలు ఇప్పించాలని విన్నవించారు. అదేవిధంగా గ్రామాన్ని సింగరేణి సంస్థ సేకరిస్తుందనే కారణంతో అభివృద్ధి పథకాలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాటేటి రవి, పుట్ట సంతోష్ పాల్గొన్నారు.

# రైతు-కూలీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 31: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం, కూలీలు ఐక్యంగా పోరాడాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన అన్నారు. పెద్దపల్లి జిల్లా పెద్దంపేట్ గ్రామంలోని భగత్‌సింగ్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఏఐకేఎంఎస్ జిల్లా 4వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు జిల్లా అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య జెండావిష్కరణ నిర్వహించగా, అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. మహాసభ ప్రారంభోపన్యాసం చేసిన సీనియర్ జర్నలిస్టు కోల లక్ష్మణ్ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం మండల వెంకన్న మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో వ్యవసాయ రంగాన్ని బహుళజాతి సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.







రైతులకు అందుతున్న సబ్సిడీలను తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలు, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టబద్ధ హామీ, అటవీ హక్కుల చట్టం అమలు వంటి డిమాండ్ల కోసం రైతు-కూలీ సంఘం ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. భూములు, అడవులు, ఖనిజ సంపదతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభలో అరుణోదయ కళాబృందం ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పాల్గొన్న వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న ఈ నరేష్ చిలుక శంకర్ , ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. లాల్‌కుమార్, రాష్ట్ర నాయకులు రత్నం తిరుపతి, జిల్లా నాయకులు ఐ. రాజేశం, గుండు రాజయ్య, కాదాసి లింగమూర్తి, ఎల్. శంకర్, వార్డు సభ్యుడు మాలం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## 39 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

- సింగరేణి కార్మిక క్రీడాకారుడు బచ్చ ప్రవీణ్ కుమార్‌కు సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి సంస్థలో 39 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించి ఆర్జీ-3 ఓసియం-1లో ఈపీ ఫిట్టర్‌గా ఉద్యోగ విరమణ పొందిన కార్మిక క్రీడాకారుడు బచ్చ ప్రవీణ్ కుమార్‌కు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సహోద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. శనివారం ఓసియం-1 బేస్ వర్క్‌షాప్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్, ఆయన సతీమణి ప్రభావతి దంపతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాట్లాడిన అతిథులు ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావంతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగేవారని ప్రశంసించారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉద్యోగిని సంస్థ కోల్పోవడం నష్టమే అయినప్పటికీ ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజ ప్రక్రియ అని పేర్కొన్నారు. అనంతరం ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టులకు చెందిన సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించి షటిల్ రాకెట్‌ను బహుకరించారు. కార్యక్రమంలో అధికారులు శంకర్, పాపయ్య, సుధాకర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర్ రావు, నసీర్ అహ్మద్, రఘు కుమార్, సత్యనారాయణ, సాయి స్వరూప్, కార్మిక సంఘాల నాయకులు నక్క రమేష్, సదానందం, క్రీడాకారులు హరికిషన్, ముకేశ్ కుమార్, చంద్రపాల్, శేషగిరి, అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్, గంధం శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ, బుగ్గాజి, జక్కుల దామోదర్, పూర్ణాకర్, వాసు, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో సాగి, ప్రవీణ్ కుమార్ సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు.

## యాగశాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా (అక్షరం న్యూస్ ) మే 31,

సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీలోని శ్రీ ధర్మశాస్త్ర గోశాలలో ఆదివారం రోజు ప్రభుత్వ విప్ విజయరమణారావు హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన యాగశాలను ప్రారంభించారు. అనంతరం కొంత సమయం గోసేవ చేస్తూ గోశాలలో గడిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు,గోశాల నిర్వహకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడ ఎఫ్.ఆర్.ఓ గా ఎస్. వంశీకృష్ణ



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జూన్ 1(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల అటవీ శాఖాధికారిగా ఎస్. వంశీకృష్ణ నియామకమయ్యారు. గతంలో ములుగు జిల్లా వాజేడు, వెంకటపురం మండలాల్లో విధులు నిర్వహించిన ఆయన, తాజాగా బదిలీపై కొత్తగూడకు వస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న అధికారి వజహిత్ బదిలీపై పస్రకు వెళ్లడంతో, ఆయన స్థానంలో వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టనున్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు వేణుగోపాల్

- నిబద్ధతతో విధులు నిర్వహించారు.
- పదవీ విరమణ సమావేశంలో సి.ఐ రంజిత్ రావు.



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా (అక్షరం న్యూస్ ) మే 31,

నిబద్ధత ఆత్మవిశ్వాసం క్రమశిక్షణతో ఎస్సైగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ సేవలు మరువలేనివని సుల్తానాబాద్ సీ.ఐ రంజిత్ రావ్ అన్నారు. ఆదివారం ఎస్.ఐ. వేణుగోపాల్ పదవి విరమణ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్.ఐ వేణుగోపాల్ చేసిన సేవలు గుర్తుతెచ్చుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై వేణుగోపాల్ అధికారుల ఆదేశాలను తూ. చ,తప్పకుండా పాటించేవాడని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతి పోలీస్ ఫిట్నెస్ తో పాటు , క్రమశిక్షణ, బద్ధతతో, నైపుణ్యత కలిగి ఉండాలని సూచించారు. పోలీసులకు కేవలం తన డ్యూటీ తో పాటు మిగతా విధులపై కూడ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సి.ఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, వేణుగోపాల్ కు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. శేష జీవితంలో వేణుగోపాల్ సంతోషంగా గడపాలని ఆకాక్షించారు. ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ఎస్సై వేణుగోపాల్ సేవా భావం కలిగిన వ్యక్తి, అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిత్వం కలవాడని,తాను పని భారం తో ఉంటే ఎస్సై వేణుగోపాల్ కు బాధ్యతలు అప్పజెప్పేవాడినని,తెలిపారు. వేణుగోపాల్ ప్రతి దరఖాస్తు కు న్యాయం చేయాలని పట్టుదల ఉండేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహిళ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైరా చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కు ఘన సన్మానం...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మ దినం సందర్భంగా డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, వైరా పట్టణ టౌన్ కాంగ్రెస్ నాయకుడు వీరంశెట్టి సీతారాములు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జాల పుల్లారావు ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ బాసరలో సీటు సాధించిన విద్యార్థిని జశ్విత శ్రీ..

- **మోంటిస్సోరి హైస్కూల్‌కు మరో ప్రతిష్టాత్మక విజయం..**

సూర్యాపేట మే 31(అక్షరం న్యూస్ ):



పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న మోంటిస్సోరి హైస్కూల్ విద్యార్థిని బి. జశ్విత శ్రీ ఇటీవల ప్రకటించిన ఐఐటీ బాసర (ఆర్జీయూకేటీ ) ప్రవేశ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి, సుజిత విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. జశ్విత శ్రీ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఫలితంగానే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం జశ్విత శ్రీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు జశ్విత శ్రీని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్ డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..

- **మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..**
- **రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.**



సూర్యాపేట మే 31(అక్షరం న్యూస్ ):

కార్ డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఇటీవల ప్రమాదంలో చనిపోయిన నవిలె మహేష్ కుటుంబానికి డ్రైవర్ ల యూనియన్ అందించిన లక్ష, 40 వేల రూపాయలు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి 10,000, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫారూఖ్ 5,000, ముదిరెడ్డి రమణారెడ్డి 2,000, మొత్తం 1,57,000 రూపాయల ను మృతుడి కుటుంబానికి అందజేసి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైవర్ల అందరూ గ్రూప్ ఇన్సూరెన్స్, జీవిత బీమా వంటి సంస్థల్లో ఇన్సూరెన్స్ లు కలిగి ఉంటే కుటుంబానికి భరోసాగా ప్రమాద భీమా వర్తిస్తుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్ లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డిసీసీ కార్యదర్శి నేరెళ్ల మధు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్,తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్, సర్పంచ్ భూక్యా రాజు, సూర్యాపేట,నకిరేకల్, హయత్ నగర్, విజయవాడ, ఫోర్ వీలర్స్ కారు డ్రైవర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అంకితభావంతో చేస్తేనే గుర్తింపు..

- **గ్రంథాలయ చైర్మన్ శాఖ చైర్మన్ వంగవీటి రామారావు**
- **ఘనంగా వడ్డే శ్యాంసుందర్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవం..**



సూర్యాపేట మే 31(అక్షరం న్యూస్ ):

ఉద్యోగాన్ని కేవలం విధిగా కాకుండా బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ శాఖ అధికారిగా గత 32 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన వడ్డే శ్యాంసుందర్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ శ్యాంసుందర్ రెడ్డి తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో పనిచేసి గ్రంథాలయ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పుస్తకాల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు విద్యార్థులు, యువతలో పఠన సంస్కృతిని ప్రోత్సహించడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. గ్రంథాలయ రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రంథాలయ అధికారిగా అవార్డు అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఉద్యోగ జీవితంలో అనేక సవాళ్లు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. సహచర ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ సందర్భంగా సహచరులు, స్నేహితులు, సాహితీవేత్తలు, పాఠకులు ఆయనను ఘనంగా సన్మానించి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర ఉద్యోగులు, పాఠకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ కాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని, పదవీ విరమణ అనంతరం కూడా సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి బాలమ్మ, మనోజ్ కుమార్, రాష్ట్ర ఉద్యోగ సంఘం నాయకులు వేణుగోపాల చార్యులు, శ్రవణ్ కుమార్,రుక్మదర్, రిటైర్డ్ ఉద్యోగులు కే నాగేశ్వరరావు పి నాగేశ్వరరావు, గ్రేడ్ ×× గ్రంథాలయ ఉద్యోగస్తులు ఎం.వి రంగారావు కృష్ణారెడ్డి, వై యాదగిరి రెడ్డి, గ్రంథాలయ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని వడ్డే శ్యాంసుందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చదరంగంపై ఆసక్తిని పెంచుకొని ఉన్నతంగా రాణించాలి ..

- **చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**



సూర్యాపేట మే 31(అక్షరం న్యూస్ ):

చదరంగంపై ఆసక్తిని పెంచుకొని ఉన్నతంగా రాణించాలని చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తితిదే కల్యాణ మండలంలో ఆదివారం జరిగిన ఉమ్మడి నల్గొండ స్థాయి అండర్ 9,15, బాల, బాలికల చెస్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. క్రీడలు మానసిక ధారుడ్య ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను త్వరలో హైదరాబాదులో జరిగే చెస్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా సిసి ఎస్ ఎస్ ఐ అనిల్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్, కోచ్ కొండా నరసింహారావు, ఆర్బిటర్ ఖాసిం, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..

- **తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31తల్లాడ (అక్షరం న్యూస్)

అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నాపల్లి రజిని, రవి(లేట్ )దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత,మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్,మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి, కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల సంక్షేమ ధ్యేయంగా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులు శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడ్ల కిసింది, కొత్తపల్లి ప్రభాకర్ రావు, సాగరు, కొత్తపల్లి వెంకటయ్య, సూద వెంకటేశ్వర్లు వార్డు మెంబర్ ముత్తయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ రాకేష్, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత త్రాగునీటి బోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 వైరా (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్మినెంట్

ప్రాజెక్ట్ గా లక్షరూపాయలతో వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు.రైతులు, రైతు కూలీలు మరియు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. త్రాగునీటి బోరును ప్రారంభించి అనంతరం . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా త్రాగునీటి బోర్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు మరియు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు మరియమ్మ కృష్ణ నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి, మట్టూరు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకరరావు, ఉండ్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ప్రశ్నిస్తే బెదిరింపులా....?

- **బిజెపి నాయకుల ఆగ్రహం**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 31:

రైతు సమస్యలపై ప్రశ్నించినబీజేపీ నాయకులను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపులకు గురిచేయడం వారి అవివేకానికి నిదర్శనమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కావటిముత్యాలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరికి చిత్తశుద్ధి లేదని బీజేపీ నాయకులు చేసిన విమర్శలకు సమాధానం చెప్పాల్సింది పోయి, ఎమ్మెల్యే అనుచరులు అంటూ హెచ్చరికలు చేయడాన్ని బీజేపీ మండల శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న ఇబ్బందులు, రైతులకు జరుగుతున్న అన్యాయాలపై మేము ప్రజల తరఫున ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధం అన్నారు. బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు అన్నారు. రైతుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం బీజేపీ ఎప్పటికీ గొంతెత్తుతూనే ఉంటుంది అన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయకపోతే, రైతులకు 2లక్షల రుణ మాఫీ చేయకపోతే, 2ఎకరాల మీద భూమి ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వకపోతే రైతులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగనియ్యరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బోళ్ల అఖిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్, వల్లాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శీలం చెన్నమ్మకు నివాళులర్పించిన... సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి శీలం చెన్నమ్మ ఇటీవల మరణించారు. ఆమె సంస్మరణ కార్యక్రమంలో ఈరోజు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా నాయకులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి పద్మ మెరుగు రమణ, ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ మడుపల్లి గోపాలరావు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, కట్టా దర్గయ్య, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి వెంకట సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల జిల్లా, మండల నాయకులు కూడా హాజరై శీలం చెన్నమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు రైతులు తమ ప్రాంతంలోని రైతాంగ సమస్యలను బి.వి. రాఘవులు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వాటిని ఓపికగా విని సంబంధిత స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గంధసిరిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి మాతృమూర్తికి నివాళు లర్పించిన ఖమ్మం ఎంపీ..

- స్థానిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరం న్యూస్)

ముదిగొండ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి మాతృమూర్తి మహాలక్ష్మమ్మ ఇటీవల మరణించగా.. ఆదివారం వారి స్వగ్రామం గంధసిరిలో దశదినకర్మ నిర్వహించగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. మహాలక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా.. దేవరపల్లి అనంతరెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం..:

గంధసిరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో... వాటర్ ప్లాంట్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రారంభించారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీకి.. స్థానిక విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, నాయకులు కిలారు మనోహర్, వట్టికూటి సైదులు, కన్నెబోయిన సీతారామయ్య, మందడపు శ్రీను, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు వాహనాల షెడ్ నిర్మించాలి: త్రిదండపాని శ్రీనివాస్




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ రామగుండం సమీపంలోని తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ (టీటీపీఎస్)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం తగిన షెడ్ సౌకర్యం కల్పించాలని బీఎంఎస్ ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాని శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, టీటీపీఎస్‌లో సుమారు వెయ్యి మంది కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారి వాహనాల కోసం ఇప్పటివరకు షెడ్ నిర్మించకపోవడం బాధాకరమన్నారు. దీంతో కార్మికులు తమ ద్విచక్ర వాహనాలు, సైకిళ్లను ప్లాంట్ ప్రధాన గేటు వెలుపల ఎండ, వర్షాలకు గురయ్యే విధంగా పార్క్ చేయాల్సి వస్తోందని తెలిపారు. ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాహనాల టైర్లలో గాలి తగ్గిపోవడం, ఇతర విడిభాగాలు దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాహనాలు తడిసి పాడవడంతో పాటు కార్మికులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతిరోజూ విధులకు హాజరయ్యే కార్మికులు తమ వాహనాల భద్రతపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్లాంట్ ప్రారంభమై ఇప్పటికే రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల ఈ ప్రాథమిక సమస్యపై యాజమాన్యం స్పందించకపోవడం విచారకరమన్నారు. శాశ్వత ఉద్యోగులకు ఉన్నట్లే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా కనీస సౌకర్యాలు కల్పించడం సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. అందువల్ల తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ యాజమాన్యం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ కార్మికుల ద్విచక్ర వాహనాలు, సైకిళ్ల కోసం విశాలమైన మరియు భద్రతతో కూడిన షెడ్‌ను నిర్మించాలని త్రిదండపాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ ను నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం ..

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ...
- ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్
- డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు ..
- వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు బంధుమిత్రులు..
- ఘనంగా సన్మానం శుభాకాంక్షలు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 వైరా (అక్షరం న్యూస్)

వైరా లో లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని మురళీకృష్ణ హాస్పిటల్ నందు వైరా మున్సిపల్ తొలి చైర్ పర్సన్ లయన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ ఎం జి ఎఫ్ పుట్టినరోజు వేడుకలు లయన్స్ క్లబ్ ల సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది అత్యంత ఘనంగా నిర్వహించారు. లయన్స్ సభ్యులు శ్రేయోభిలాషులు మిత్రులు బంధుమిత్రులుకేక్ కటింగ్ చేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గండగల పాడు సాయిబాబా మందిరంనందు 500 స్టీల్ కంచాలు 500 స్టీలు గ్లాసులను మందిరం నిర్వాహకులకు అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిస్పోజబుల్ ప్లేట్స్ గ్లాసులను నిషేధించాలని ఉద్దేశంతో ఈరోజు అందించామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. పర్యావరణ పర్యటక శాఖ కూడా జూలై ఫస్ట్ నుండి ఒక్కసారి వాడి పారేసిన డిస్పోజబుల్ ప్లేట్స్ గ్లాసులను నిషేధించుతుందని కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం సాయిబాబా మందిరంలో మురళీకృష్ణ దంపతులను మందిర నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతో జు నాగేశ్వరరావు జోన్ చైర్మన్ ఈ తోటకూర శ్రీకాంత్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ ఏపూరి రాజారావు క్లబ్ సభ్యులు మరికంటి రాంగోపాల్ అబ్బురి రమేష్ సుగ్గల మాధవి లగడపాటి శ్రీ చరిత లగడపాటి రాజ్యలక్ష్మి తోటకూర గోపి నాగేశ్వరరావు పువ్వాళ్ళ రాము సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు బండారుపల్లి భాస్కరరావు దొంతె బోయిన చింతయ్య నల్లమోతు వెంకటేశ్వరరావు మోరిసెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయం..

- అన్ని మతాల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రజా ప్రభుత్వ విధి..
- రూ.3.30 కోట్లతో కూసుమంచి గణపేశ్వరాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ..
- పుష్కరాల నాటికి భద్రాద్రి పనులు పూర్తి అవుతాయని వెల్లడి ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31( అక్షరం న్యూస్)

కూసుమంచి : దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు రూ.3.30 కోట్ల వ్యయంతో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రతి మతం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని కాపాడుతామని.. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం ఆలయ అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించి.. ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి ఆలయ సమగ్ర రూపురేఖలు మార్చేందుకు రూ.350 కోట్లు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని, వారం పది రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ కోసమే ఇప్పటికే రూ.68 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.1,000 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గణపేశ్వరాలయ పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.5.20 కోట్లతో కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన..

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్ : ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ.5.20 కోట్ల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లతో కలిసి ఆయన ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.



### ఆర్థిక ఇబ్బందులున్నా హామీల అమలు..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని, కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

### రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ..

రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర (రెండు లక్షల రూపాయల వరకు) రైతు రుణమాఫీ చేశామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు.

### జూన్ ఒకటి నుంచే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత

పేదలకు పక్కా గృహాలు అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత మంజూరు ప్రక్రియ జూన్ 1 (సోమవారం) నుంచే ప్రారంభం కానుందని మంత్రి వెల్లడించారు. ఈ విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు, ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే మంజూరైన 4.50 లక్షల ఇళ్లకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు.

### రెండేళ్లలో 72 వేల మందికి ఉద్యోగాలు..

ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఆర్‌డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/మే 30 /అక్షరం న్యూస్ –:

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్య క్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 31 /అక్షరం న్యూస్ –:

సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతులు పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 30.05.2026 న బదిలీ మీద వచ్చిన ఇద్దరు పోలీసు అధికారులు వారి యొక్క పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం జరిగింది. పోలీసు శాఖలో ఎన్నో ఎళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవి విరమణ పొందుతున్న అధికారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖకు తమ సేవలను అందించి పదోన్నతి పొంది బదిలీ మీద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఇకపై తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన అధికారుల వివరాలు సబ్ ఇన్స్పెక్టర్ కొదిరిపాక సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ జెడల సాధయ్య ఇరువురు తమ సేవలను 38 సంవత్సరాలు పోలీసు శాఖకు అందించారు.ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 15 లక్షల విలువ చేసే 30 కిలోల గంజాయి పట్టివేత



సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్ /మే 31/అక్షరం న్యూస్:

నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో సుమారు 15 లక్షలవిలువచేసే 3 0 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసిన ఘటన నారా యణఖేడ్ పట్టణ కేంద్రంలో ఆదివారం చో టుచేసుకుంది. నారాయణఖేడ్ సంగారెడ్డి ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారంఅజ్ఞాతవ్యక్తి ఇ చ్చిన సమాచారం మేరకు నారాయణఖేడ్ నుండి వాసర్, వెళ్లే దారిలో వాహనాలు త నిఖీలు నిర్వహించగా షేరీ తాండకు చెంది న చావాన్ ప్రభు,మున్యా నాయక్ తండాకు చెందినరాథోడ్ పర్లాల్ అనే ఇద్దరు వ్యక్తు లు అక్రమంగా దొంగ చాటున పోలీసుల క ళ్ళుగప్పి, ఎండు గంజాయిని బీదర్ నుండి నారాయణఖేడ్ వైపు తరలిస్తుండగా పట్టు బడ్డారు. వారి వద్ద నుండి 30 కిలోల ఎం డు గంజాయిని ఒక మొబైల్ ఫోన్ ను స్వా ధీనపరచుకుని తదుపరి చర్యల నిమిత్తం నిందితులను నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేష న్ కు తరలించారు.పట్టుబడిన గంజాయి అంతర్జాతీయమార్కెట్ విలువ ప్రకారం 15 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తె లిపారు.ఈ దాడుల్లోఎక్సైజ్ సిఐ శంకర్, ఎ స్పైలు అనుదీప్, హన్మంతు సిబ్బంది పాల్గొ న్నారు.

# బస్ డిపో పనులు వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ పెరిగింది.
- ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు.
- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- పెద్దపల్లి బస్ డిపో స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 31/ అక్షరం న్యూస్ –:'

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి రూరల్ / మే 31/ అక్షరం న్యూస్ –':

ఇటీవల అకాల మరణం చెందిన పెద్దపల్లి మండలం రంగాపూర్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పిఆర్టీయుటిఎస్ సంఘ క్రీయాశీలక సభ్యుడు కల్వల శ్రీనివాస్ కుటుంబానికి సంఘం తరపున చేయూతనందించారు. సంఘం రాష్ట్ర సంక్షేమ నిధి నుండి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు. మృతుని సతీమణి ధనలక్ష్మికి ఆదివారం చెక్కును అందించారు. కల్వల శ్రీనివాస్ సంఘానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు కృష్ణమూర్తి, కానిగంటి శ్రీనివాస్, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, లక్కర్స్ రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓల్లే శ్రీనివాస్, జిల్లా నాయకులు కాసార్ల శ్రీనివాస్, కజ్జం రాజు, దొమ్మటి రాజేందర్, కర్నె రాజు, తాళ్ల నరేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/మే 31/అక్షరం న్యూస్ :

నారాయణఖేడ్ పట్టణ కేం ద్రానికి చెందిన రిటైర్డ్ తాసిల్దార్ షబ్బీర్ అ హ్మద్ నూతన



గృహప్రవేశ వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమా నికి జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కా ర్, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, మా జీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విశ్రాంత తహసిల్దార్ ష బ్బీర్ అహ్మద్ కుశుభాకాంక్షలుతెలిపారు.అ నంతరం ఎంపీ సురేష్ షెట్కార్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాజీ ఎమ్మె ల్యే భూపాల్ రెడ్డినిశాలువాతో ఘనంగా స న్మానించారు.ఈ కార్యక్రమంలో మునిసిప ల్ కౌన్సిలర్ షారుఖఖాన్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ముంతాజ్ అహ్మద్, మొ హినోద్దీ న్ బిఆర్ ఎస్ నాయకులు విట్టల్ రావు, నగేష్, దత్త రెడ్డి మొహమ్మద్ మోసి న్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు



ఓదెల/ పెద్దపల్లి మే 31 (అక్షరం న్యూస్ )

ఓదెల భ్రమరాంబ మల్లికార్జున ఆలయానికి ఆదివారం భారీగా భక్తులు హాజరై ఉదయం నుండే దర్శనానికి బారులు తీరారు వివిధ గ్రామాల నుండే కాకుండా జిల్లాల నుండి రాష్ట్రాల నుండి అత్యధిక భక్తులు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు స్వామివారికి పట్నాలు బోనాలు కోడను కట్టుట గండ దీపం అభిషేకాలు అర్చనలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు అదేవిధంగా బంగారపుచమ్మ మదనం పోచమ్మ తల్లుల దర్శనం చేసుకున్న భక్తులు కోరుకున్న వారికి కొంగు బంగారం అయినా శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహిమలు చాలా గొప్ప అని నమ్ముకున్న వారికి పొంగు బంగారమై కోరుకున్న వారికి సంతానం కలిగే మహా గొప్ప దేవుడని దేవుడు నీ దర్శనం చేసుకుంటే పిల్లాపాప తో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలు పుష్కలంగా పండి అందరం సంతోషంగా ఉంటున్నామని ప్రతి సంవత్సరం ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని భక్తులు తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ అధికారు ఏర్పాటు చేశారు

## మంచినీటి కోసం తప్పిస్తున్న జనం పట్టించుకోని అధికారులు గత నాలుగు రోజుల నుండి ఇదే పరిస్థితి



ఓదెల/ పెద్దపల్లి మే 31 (అక్షరం న్యూస్)

నోరు తెరిస్తే నోరు ఎండ తాగుదామంటే గుక్కడిని లేక వ్యవస్థ పడుతున్న ఓదెల గ్రామ ప్రజలు గత మూడు రోజులుగా ఇదే పరిస్థితి ఆదివారం మడక రోడ్లో కనిపించిన ఈ ఫోటో నీళ్ల కోసం ఆరట పడుతున్న ప్రజలు స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదెల గ్రామంలో గత మూడు రోజుల నుంచి నీటి సరఫరా బంద్ కావడంతో ప్రజలంతా దాహంతో అల్లాడుతున్నారని అసలే ఎండాకాలం నోరు తెరిస్తే నోరెడి ఎండ గొంతు తడిపేందుకు కనీస నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసానికి పట్టించుకునే నాధుడే లేడని ఆవుపోయారు దీనిపై

### సర్పంచ్ కనకి రెడ్డి సతీష్

సమాధానమిస్తూ గత మూడు రోజుల నుండి వాగులో మోటార్ల కోసం జెసిపి ట్రాక్టర్లతో మరమతల ప్రయత్నం చేస్తున్నామని సమయం సహకరించకపోవడం వల్లనే కొంచెం ఆలస్యం అవుతుందని అన్నారు తప్పకుండా తొందరలోనే ప్రతి ఒక్కరికి నీరందించి నీటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని గ్రామ సర్పంచ్ తెలిపారు

## కాళేశ్వరంలో పుణ్యస్నానం ఆచరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆదివారం సాయంత్రం కాళేశ్వరంలో గోదావరి నదిలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం నిర్వహించిన గోదావరి మహా హారతి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి తల్లికి నమస్కరించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. పుష్కరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గోదావరి మహా హారతి కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగగా, వేలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈత నేర్చుకోవడానికి వెళ్లి...

- **బావిలో మునిగి యువకుడి మృతి**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 31 : మండలంలోని గోవర్ధనగిరి శివారులో ఈత నేర్చుకోవాలనే సరదా ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. పోలీసుల కథనం ప్రకారం.. మహేందర్ (36) అనే వ్యక్తి సుమారు ఏడేళ్ల క్రితం గోవర్ధనగిరి దర్గా వద్ద లారీ దిగాడు. నాటి నుంచి దర్గా వద్దే ఓ వ్యక్తి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం గ్రామ శివారులో దర్గా పూజారి సయ్యద్ యాకూబ్ పాషా కుమారుడు తౌసిఫ్ ఈత నేర్పించేందుకు పటేల్ బావి వద్దకు వెళ్లారు. వారితో మహేందర్ కూడా వెళ్లాడు. ఈత నేర్చుకునే క్రమంలో బావిలోకి దిగిన మహేందర్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. కొంత సేపటి వరకు పైకి రాకపోవడంతో అక్కడున్న వారు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

- **తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్.**



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 31 :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఆదివారం రోజున టీ జె ఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు జిల్లా లో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే , అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్, రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్, సభ్యులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు...

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరం న్యూస్)

ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ముకుందాపురం గ్రామంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేయడం జరిగింది. ఈ దాడుల్లో 6 గురు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ 48 వేల 920, 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని నిందితులను ఇల్లందు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, సబ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, సుమంత్, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్షల సాధనకు ఫోరం కృషి ఫలిస్తుంది

- **ఉద్యమకారుల హక్కుల సాధనకు సమిష్టి కృషి కొనసాగుతుంది : గుండేటి**

అక్షరం ప్రతినిధి హైదరాబాద్ మే 31

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ పోరాటం చేసిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని, ఉద్యమకారులకు సముచిత గుర్తింపు, గౌరవం, సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సభ్యులు రాములు నాయక్, శోభన్ రెడ్డి, ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, అది ప్రజల ఆత్మగౌరవం కోసం సాగిన చారిత్రాత్మక ఉద్యమమని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, గుర్తింపు కార్డులు, గౌరవ వేతనాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



ఉద్యమకారుల కమిటీ నిరంతరం ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తోందన్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి చరిత్రలో తగిన స్థానం దక్కేలా ఉద్యమకారుల ఫోరం పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు. సభలో పలువురు ఉద్యమకారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను స్వాగతించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని ప్రతినిధుల సభ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు కందుల సదాశివ , నూనె రాజేశం , రాజీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

# చదువులమ్మ ఒడిలో 51 సంవత్సరాల

# కలయిక ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- **పూర్వ విద్యార్థి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరు**

ఓదెల/ పెద్దపల్లి మే 31(అక్షరం న్యూస్)

దాదాపు 51 సంవత్సరాల కలయిక భావోద్వానికి గురైన వైనం చదువులమ్మ ఒడిలో సేదతీరిన బహుదూరపు పూర్వ విద్యార్థులు గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర పూర్వ గురువులను మనసారా ఆలింగనం చేసుకొని గురువులను ఘనంగా సన్మానించుకొని సంబరాలు చేసుకున్న వైనం

ఓదెల మండలం పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1975 నుండి 2005 వరకు చదివిన పూర్వ విద్యార్థుల మెగా ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు దాదాపు 30 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకునే ఈ అరుదైన కార్యక్రమం కనుల పండుగ జరిగింది పాత జ్ఞాపకాలను మళ్లీ సజీవం పరిచింది. చిన్ననాటి స్నేహాలు, పాఠశాల అనుబంధాలు, గురువుల సేవలను స్మరించుకుంటూ స్నేహభావాన్ని మరింత బలోపేతం కల్పించేందుకే ప్రధాన ఉద్దేశ్యమని .ఈ సందర్భంగా పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు అలాగే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కు అవసరమైన సహకారం అందించేందుకు ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల తరువాత సహోధ్యాయులు, గురువులు ఒకేచోట కలుసుకోవడం ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేకమైన ఆనందాన్ని నింపింది ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ



నేను కూడా 1980.81 బ్యాచ్ లో ఇదే పాఠశాలలో చదవడం జరిగిందని అన్నారు ఉన్న ఊరు కన్న తల్లిని ఎప్పటికీ మరువకూడదు అని సందేశం ఇచ్చారు ఇదే పాఠశాలలో చదివి ఎక్కడెక్కడో స్థిరపడి తమ మూలాలను మరవకుండా గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. పోత్కపల్లి పాఠశాలలో విద్య ప్రమాణాలను ప్రస్తావిస్తూ ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 35 మంది 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణం అని అన్నారు ఈ విజయానికి ఉపాధ్యాయులు కృషి అంకితభావమే కారణమని కొని కొనియాడారు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు పాఠశాల అభివృద్ధికి 64 లక్షల ఖర్చు చేశామని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల పై ప్రజల్లో విశ్వాసం పెంచాలని అన్నారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అవసరమైన అదనపు తరగతి గదులు నిర్మాణాన్ని ప్రభుత్వపరంగా సహకారం అందించి ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు అనంతరం గురువులకు ఘనంగా శాలలతో సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు తో పాటు తౌటం సుగుణాకర్ . తౌటం రవీందర్. జావేద్ భాయ్. వెలుగుని వెంకటేశం. సిరి శెట్టి మల్లేష్. దండ జనార్దన్ రెడ్డి. పుల్లూరి శివన్న. రౌతు కవీశ్వర్. ఇట్టం. శ్రీనివాస్. ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి జీలకుంట సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి. తోపాటు పూర్వ విద్యార్థులు దాదాపు 400 మంది హాజరయ్యారు.



# రైతుల పట్ల ప్రభుత్వమొండి వైఖరిని విడనాడాలి

- **స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

జనగామ జిల్లా/ రఘునాథపలి/( అక్షరం న్యూస్ ) మే 31 :

ధాన్యం కొనుగోలు పె ప్రభుత్వానికిచిత్తశుద్ధి లేదని స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారుఆదివారం మండలంలోని వెల్ది,అశ్వరావుపల్లి గ్రామాల ఐకేపీ సెంటరను సందర్శించి రెతుల సమస్యలనుఅడిగితెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ మొదటివారం నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక నిరసనకార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్‌మొండి వెఖరిని వీడాలని అన్నారు ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంబించిసుమారు రెండు నెలలుకావస్తున్నప్పటికీ ఇప్పటివరకు కనీసంసగం వడ్లుకొనుగోలు చేయలేదని ఒకవెపు గన్ని బ్యాగుల కొరత.మరోవెపు మౌలిక సదుపాయాలుకల్పించకపోవడం. వడ్లులను మిల్లులకు పంపకపోవడంతోరైతులుగోసపడుతున్నారన్నా. 5. 90లక్షల

టన్నులధాన్యంకొనుగోలుచేయాల్సి మెట్రిక్ ఉండగా.. ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరగడం లేదన్నారు. ప్రభుత్వ అసమర్ధతకు ఇదే నిదర్శనం అన్నారు. జూన్ మొదటివారం నుంచి బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లా రెడ్డి, జిల్లా నాయకులు గూడ కిరణ్, కొర్ర రాజేందర్ నాయక్, ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, నాయకులు గోనె మల్లారెడ్డి, పెండ్లి భూపాల్ రెడ్డి, నూనె ముంతల యాకయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్, కృష్ణ, భూక్య రాజు పాల్గొన్నారు.



## మోకిలలో ది క్వాంటియం స్కూల్ ను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల




రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 31: అక్షరం న్యూస్ – :
శంకర్పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామ శివారులో ఆదివారం ది క్వాంటియం స్కూల్ ను రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల చైర్మన్ వెంకట్ మూర్తి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్లు కొమరయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. వందేమాతరంతో ప్రారంభమైన కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. గ్రామీణ వాతావరణంలో స్కూల్ లు రావడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ పాఠశాలలో చేరే విద్యార్థులకు ఫీజులు తక్కువ తీసుకోవాలి. మా నియోజకవర్గ ప్రాంత విద్యార్థులకు అవకాశం కల్పించాలి. పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు చెందిన వివిధ బ్రాంచ్ లలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడా రంగంలో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థులకు గవర్నర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, మోకిల సర్పంచ్ శేఖర్, పాఠశాల యాజమాన్యం రవీందర్ రావు, రఘునాథ్ రావు, ప్రిన్సిపల్ సంధ్య రమేష్, సావిత్రి పొట్లూరి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

## కోమాళ్లలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 31:
మండలంలోని కోమళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998––99 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు హాజరై విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాల నెమరు వేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆనందంలో మునిగి తేలి ఆడారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఎక్కడ ఉన్న కన్న ఊరును విద్య బుద్ధులు నేర్పిన పాఠశాలను మరవమని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములై పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెండ్లి సత్తిరెడ్డి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు మేకల మురళి, నరేష్ బాబు, తాళ్లపల్లి కృష్ణ, లక్ష్మణాచారి, చంద్రమౌళి,రవి, శ్రీనివాస్, నర్సదా, మమత, జ్యోతి, రజిత, కనకలక్ష్మి, జయ, శైలజ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బాసరా ఐ ఐ టీ సెలక్ట్ అయినఎస్కె ఉమర్ ఫారుక్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 వైరా (అక్షరం న్యూస్)
బాసర ఐ.ఐ.టి.లో నిన్న ప్రకటించిన ప్రథమ సంవత్సరపు ట్రిపుల్ ఐ.టి అడ్మిషన్స్ లో వైరా మండలం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కేజీ )సిరిపురం నుంచి ఖమ్మం పాటి ఆదిత్య , గవర్నమెంట్ హైస్కూల్ వైరా నుంచి ఎస్.కె. ఉమర్ ఫారూక్ లు మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం సెలెక్ట్ అయ్యారని, మండల విద్యాశాఖా ధికారి చావా శ్రీనివాస రావు ఒక ప్రకటన లో తెలిపారు . సీట్లు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల ను మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు మరియు ప్రభుత్వ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు జి. మాధవ రావు అదే విధంగా సిరిపురం పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇంటూరి సూర్యకుమారి అభినందించారు .అదేవిధంగా స్పోర్ట్స్ కోటలో రెబ్బవరం హై స్కూల్ నుంచి ఎం. మణి తేజశ్విని గన్నవరం ఉన్నత పాఠశాల నుంచి ఎస్. కె.సనా ఇంటర్వ్యూ కి హాజరైనారు. ఫైనల్ లిస్టు ప్రకటించవలసి ఉన్నది..

# 15 జీవో తరువాత మీనావేషాలు



ఓదెల/పెద్దపల్లి మే 31(అక్షరం న్యూస్)
ముదిరాజుల రాజకీయ ఆశలు –– నాయకత్వ తప్పిదాలు –– కోల్పోయిన చారిత్రక అవకాశం.ఒక సామాజిక వర్గ చరిత్రలో కొన్ని సంఘటనలు తరం తరాలకు పాఠాలుగా నిలుస్తాయి. అలాంటి సంఘటనలలో ముదిరాజ్ “బీసీ–ఏ జీవో నెం.15/2009” ఒక ముఖ్యమైన మలుపు. ఇది కేవలం ఒక ప్రభుత్వ ఉత్తర్వు కాదు; ముదిరాజుల రాజకీయ భవిష్యత్తు, సామాజిక స్థానం, అధికారంలో భాగస్వామ్యం, నాయకత్వ దూరదృష్టి అన్నీ ఒకేసారి పరీక్షించబడిన సందర్భం.2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విడుదల చేసిన మేనిఫెస్టోలో ముదిరాజులను బీసీ–ఏలో చేర్చుతామని హామీ ఇచ్చింది. ఆ హామీ ముదిరాజ్ సమాజంలో ఒక కొత్త ఆశను కలిగించింది. ఎందుకంటే అప్పటివరకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అవకాశాల్లో వెనుకబడిన ఈ వర్గానికి బీసీ–ఎ హోదా ఒక పెద్ద ఉపశమనం అవుతుందని ముదిరాజ్ లు భావించారు.కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీ అమలులోకి రావడం ఆలస్యమైంది. కారణాలు రాజకీయమైనవే. అధికార పార్టీకి ముదిరాజ్ ఓట్లు అవసరం, కానీ పూర్తి న్యాయం చేయాలనే స్పష్టత మాత్రం కనిపించలేదు. ఇదే సమయంలో మన నాయకత్వం కూడా సామాజిక వర్గ ప్రయోజనాల కంటే పదవులు, వ్యక్తిగత ప్రాధాన్యతలు, అధికారానికి దగ్గరగా ఉండడంపైనే ఎక్కువ దృష్టి పెట్టిందనే విమర్శలు వచ్చాయి.ఆ కాలంలో తెలంగాణ ప్రాంతంలో ముదిరాజ్ ఓటు ప్రభావం ఉన్న నియోజకవర్గాలపై ప్రభుత్వానికి స్పష్టమైన నివేదికలు వెళ్లాయి. సుమారు 60కి పైగా నియోజకవర్గాల్లో ముదిరాజ్ ఓటు ఫలితాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉందని అంచనాలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి బీసీ–ఎ అంశాన్ని మళ్లీ ముందుకు తీసుకొచ్చారు.అక్కడి వరకూ పరిస్థితి ముదిరాజ్ సమాజానికి అనుకూలంగానే కనిపించింది.కానీ ఇక్కడే ఒక కీలక మలుపు వచ్చింది.

బీసీ–ఎ హోదాతో పాటు 15 శాసనసభ స్థానాలు కూడా ముదిరాజులకు కేటాయించాలని నాయకత్వం డిమాండ్ చేసింది. రాజకీయంగా అది సహజమైన కోరికే అయినప్పటికీ, అమలు సాధ్యత, వ్యూహం, సమయపాలన వంటి అంశాల్లో సరైన రాజకీయ పరిపక్వత కనిపించలేదనే విమర్శలు ఉన్నాయి.చివరకు ప్రభుత్వం జీవో నెం.15/2009 విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రాంత ముదిరాజులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఒక చారిత్రక విజయంలా కనిపించింది. కానీ అదే సమయంలో “సీట్లు –– ప్రాధాన్యత ఎవరికీ టికెట్లు?” అనే అంతర్గత రాజకీయ చర్చలు మొదలయ్యాయి.ఢిల్లీ చర్చలలో జరిగిన పరిణామాలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఐదు సీట్లు తెలంగాణలో కేటాయించేందుకు అంగీకారానికి వచ్చినప్పటికీ, అందులో ఒకటిని మాత్రమే మన వారు కోరినవారికి సూచించిన వ్యక్తికి ఇస్తాం, మిగతా నాలుగు సీట్లు మా సర్వే ప్రకారం ముదిరాజులకే మేము ఇస్తామని కాంగ్రెస్ నాయకత్వం చెప్పిందని ప్రచారం జరిగింది. ఇక్కడే వ్యక్తిగత నాయకత్వం మరియు సామాజిక ప్రయోజనం మధ్య ఘర్షణ మొదలైంది.“సీట్లు ఎవరికివ్వాలి?” అన్న ప్రశ్న “సమాజానికి న్యాయం జరగాలా?” అన్న పెద్ద లక్ష్యాన్ని మింగేసింది. చివరకు చర్చలు పూర్తి కాకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్కు తిరిగి రావడం ఒక చారిత్రక రాజకీయ పొరపాటుగా చాలా మంది విశ్లేషకులు భావిస్తారు.ఇదే సమయంలో ఇప్పటికే బీసీ–ఎలో ఉన్న ఇతర సామాజిక వర్గాలు తమకు అన్యాయం జరుగుతుందని వాదిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని అనేక మంది భవనా. కానీ రాజకీయ అసంతృప్తి, అవమాన భావన, అంతర్గత విభేదాలు –– ఇవన్నీ కలిసివచ్చి ప్రభుత్వ వైఖరిని బలహీనపరిచాయని అప్పటి సంఘటనలకు దగ్గరగా ఉన్నవారు చెబుతారు.

దీంతో జీవో 15పై స్టే వచ్చింది. ఒక చారిత్రక అవకాశం నిలిచిపోయింది.

ఈ సంఘటనలో మనం నేర్చుకోవాల్సిన అతిపెద్ద పాఠం ఏమిటంటే –––

సామాజిక ఉద్యమం వ్యక్తుల చుట్టూ తిరిగితే అది బలహీనపడుతుంది.

లక్ష్యం సమాజ అభ్యున్నతి అయితే, నాయకత్వం త్యాగం నేర్చుకోవాలి.

పదవులు వస్తాయి పోతాయి, కానీ ఒక వర్గానికి వచ్చిన చారిత్రక అవకాశం కోల్పోతే తరాలు నష్టపోతాయి.

ముదిరాజ్ సమాజం సంఖ్యలో పెద్దది. శ్రమలో గొప్పది. చరిత్రలో పోరాట స్వభావం కలిగినది. కానీ రాజకీయంగా ఐక్యత లోపిస్తే, ఇతరులు నిర్ణయాలు తీసుకుంటారు. ఈ సంఘటన అదే విషయాన్ని స్పష్టం చేసింది.

“మనకు ఏమి దక్కింది?” కంటే “మనమే ఏమి కోల్పోయాం?” అని ఆలోచిస్తేనే ఈ చరిత్ర అసలు అర్థమవుతుంది.

## ఎమ్మార్పిస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కి జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ అవార్డు




చొప్పదండి/ కరీంనగర్, మే 31 (అక్షరం న్యూస్ )
మానవ సేవే మాధవ సేవ అని ఎన్నో సామాజిక సేవ చేసి దళిత జాతి ని చైతన్య వంతులను చేస్తూ నందుకు అరుదైన గౌరవం అందించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుసన్, రాష్ట్ర కమిటీ మరియు జిల్లా అధ్యక్షులు జట్టిపల్లి అనిల్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కుమారస్వామి అన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 వైరా (అక్షరం న్యూస్)
వైరా లో లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని మురళీకృష్ణ హాస్పిటల్ నందు వైరా మున్సిపల్ తొలి చైర్ పర్సన్ లయన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ ఎం జి ఎఫ్ పుట్టినరోజు వేడుకలు లయన్స్ క్లబ్ సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది అత్యంత ఘనంగా నిర్వహించారు లయన్స్ సభ్యులు శ్రేయోభిలాషులు మిత్రులు బంధుమిత్రులుకేక్ కటింగ్ చేసి శ్యాలవాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతో జు నాగేశ్వరరావు జోన్ చైర్మన్ ఈ తోటకూర శ్రీకాంత్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయ్ కోశాధికారి ఉయ్యూరిరామకృష్ణ క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ ఏపూరి రాజారావు క్లబ్ సభ్యులు మరికంటి రాంగోపాల్ అబ్బూరి రమేష్ సుగ్గల మాధవి లగడపాటి శ్రీ చరిత లగడపాటిరాజ్యలక్ష్మి తోటకూర రఘు నాగేశ్వరరావు పువ్వాళ్ళ రాము భీక్యా తదితరులు పాల్గొన్నారు

## రాత్రి భోజనం మానేయడం ఆరోగ్యానికి మంచిదేనా?

రాత్రి భోజనం మానేయడం ఆరోగ్యానికి మంచిదా కాదా అనే సందేహం చాలామందికి ఉంటుంది. కానీ ఆరోగ్య నిపుణుల ప్రకారం, రాత్రి భోజనం మానేయడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఆకలితో నిద్రపోవడం వల్ల నిద్రలో అంతరాయం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిల మార్పులు, హార్మోన్ల అసమతుల్యత, జీర్ణ సమస్యలు రావచ్చు. బరువు తగ్గాలంటే రాత్రి భోజనం మానేయడం కాకుండా తేలికపాటి, పోషకాహారంతో నిండిన ఆహారం తీసుకోవడం మంచిది.

### రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరంపై ప్రభావం

జీవక్రియ మందగించడం: శరీరం శక్తిని పొదుపు చేయడానికి కొవ్వును నిల్వ ఉంచుతుంది, ఇది బరువు తగ్గడాన్ని ఆపివేస్తుంది.

పోషకాల లోపం ఒ బలహీనత: రోజంతా అవసరమైన పోషకాలు అందక శరీరం బలహీనపడుతుంది.

జీర్ణక్రియ సమస్యలు: రాత్రి సమయంలో కడుపు ఖాళీగా ఉండటం వల్ల ఆమ్లాలు పెరిగి ఎసిడిటీ, అల్సర్లు లేదా కడుపునొప్పి రావచ్చు.

నిద్రలేమి ఒ మానసిక ఒత్తిడి: ఆకలి వల్ల నిద్ర సరిగ్గా పట్టదు, ఆందోళన, చిరాకు, ఒత్తిడి పెరుగుతుంది.

మరుసటి రోజు అతిగా తినడం: రాత్రి భోజనం మానేయడం వల్ల మరుసటి రోజు ఉదయం అతిగా తినే ప్రమాదం ఉంది.

### రాత్రి భోజనంలో వీటిని తీసుకోండి

రాత్రి భోజనం తేలికగా, త్వరగా జీర్ణమయ్యేలా ఉండాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు , గోధుమ చపాతీలు, కూరగాయల సలాడ్లు, పప్పు, పెరుగు, లేదా కూరగాయల సూప్ తీసుకోవడం చాలా మంచిది. రాత్రి 7:30 నుండి 8 గంటల లోపు భోజనం ముగించడం ఆరోగ్యానికి ఉత్తమం. అల్పాహారం లేదా మధ్యాహ్న భోజనం కాస్త తక్కువ అయినా, రాత్రి భోజనాన్ని సమతుల్యంగా, ఆరోగ్యకరంగా చేయడం తప్పనిసరి. రాత్రి భోజనం పూర్తిగా మానేయడం కాకుండా తేలికపాటి, పోషకాహారంతో నిండిన ఆహారం తీసుకోవడం శరీరానికి శక్తిని అందిస్తుంది, నిద్రను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

## పెర్ఫ్యూమ్ అవసరం లేకుండా చెమట వాసన పోవాలా? ఈ చిట్కాలు ఫాలో అవండి

వేసవిలో వేడి, డీహైడ్రేషన్, చికాకు వంటి సమస్యలతో పాటు అధిక చెమట కూడా సాధారణంగా కనిపిస్తుంది. ఈ చెమట కారణంగా శరీరంలో దురద, అసౌకర్యం మాత్రమే కాకుండా దుర్వాసన కూడా వస్తుంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి కొన్ని ఆహారాలు, అలవాట్లు ఎంతో సహాయపడతాయి.

### చెమట వాసన తగ్గించడానికి తీసుకోవాల్సిన ఆహారం

కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల చెమట దుర్వాసన తగ్గుతుంది. మెంతుల గింజలను కొన్ని గంటలు నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగితే శరీరం సహజంగా నిర్విషీకరణ చెందుతుంది. దీంతో చెమట వాసన కూడా తగ్గుతుంది. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, దోసకాయ వంటి పండ్లు తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఇవి శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లడానికి సహాయపడతాయి. దీంతో చెమట దుర్వాసన తగ్గుతుంది. నారింజ, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లు తరచూ తింటే చెమట వాసన తగ్గుతుంది. ఆకుకూరలు, క్లోరోఫిల్ అధికంగా ఉండే కూరగాయలు కూడా చెమట దుర్వాసన తగ్గించడంలో సహాయపడతాయి.

### వీటిని తగ్గించండి

వేసవిలో కొన్ని ఆహారాలు చెమట దుర్వాసనను పెంచుతాయి. అందువల్ల వీలైనంత వరకు వీటిని తగ్గించడం మంచిది.

రెడ్ మీట్ఉల్లిపాయలువెల్లుల్లిఆల్కహాల్ధూమపానం

ఈ ఆహారాలలో ఉన్న కొన్ని పదార్థాలు చెమట వాసనను మరింత పెంచుతాయి.

## వేసవిలో కర్బూజతో ఎన్నో లాభాలు.. తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు



వేసవిలో భానుడు భగభగమంటున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండటంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం 'కర్బూజ'(Muskmelon). ఇందులో 95% వరకు నీరు, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని రక్షించడం, బరువు తగ్గడంలో ఇది సహాయపడుతుంది.

### 1.డీహైడ్రేషన్ నుంచి రక్షణ:

ఎండల వల్ల శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. కర్బూజ తినడం, జ్యూస్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి అవసరమైన నీరు అంది, రోజంతా ఉత్తేజంగా ఉండటానికి సహాయపడుతుంది.

### 2. రక్తపోటు నియంత్రణ:

కర్బూజలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### 3. జీర్ణక్రియకు మేలు:

ఇందులో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగించి, జీర్ణ వ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. అసిడిటీ సమస్యతో బాధపడేవారికి ఇది మంచి ఔషధం.

### 4. కంటి చూపు మెరుగుపరుస్తుంది:

కర్బూజలో ఉండే విటమిన్-ఎ, బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడతాయి. వయసు రిత్యా వచ్చే కంటి సమస్యను ఇది నివారిస్తుంది.

### 5. చర్మ సౌందర్యం:

ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. ఇది చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన కాంతిని ఇస్తుంది.

### 6. బరువు తగ్గడం:

కర్బూజలో క్యాలరీలు చాలా తక్కువ, కానీ ఫైబర్ ఎక్కువ. ఇది తన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా అనవసరమైన ఆహారం తీసుకోకుండా బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

### 7. రోగనిరోధక శక్తి:

## ఇందులో ఉండే విటమిన్ - సి శరీరంలోని తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుంది

మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటుందా? కారణాలు ఇవే

మెట్లు ఎక్కేటప్పుడు లేదా కొద్దిదూరం నడిచినప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం చాలా మంది సాధారణమే అనుకుంటారు. కొంతమంది ఇది గుండె సమస్య కావచ్చని అనుకుని చికిత్స కోసం వెళ్తారు. అయితే, ఇది గుండె సమస్యనా, శ్వాసకోశ సమస్యనా లేదా మానసిక ఒత్తిడి కారణమా అనే సందేహం చాలామందికి ఉంటుంది. గుండె స్పందన ఎందుకు పెరుగుతుంది? ఎప్పుడు జాగ్రత్త పడాలి? నిపుణులు ఏమి చెబుతున్నారో చూద్దాం..

ఆరోగ్య నిపుణుల ప్రకారం, మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం గుండె సమస్యకు సంకేతం కావచ్చు. గుండెలో ఉన్న రక్తనాళాలు మూసుకుపోతే గుండెకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. దాంతో గుండె స్పందన వేగంగా పెరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.


### మానసిక ఒత్తిడి

కొన్నిసార్లు ఆందోళన లేదా మానసిక ఒత్తిడి కూడా గుండె స్పందన వేగంగా పెరగడానికి కారణం అవుతుంది. ఉదాహరణకు, ఎక్కడికైనా వెళ్లే ముందు భయం ఉండటం, ఆఫీస్ మీటింగ్ ముందు టెన్షన్ పడటం లేదా ఏదైనా విషయంపై ఎక్కువగా ఆందోళన పడటం వల్ల కూడా గుండె వేగంగా కొట్టుకోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో మానసిక వైద్యులను సంప్రదించడం మంచిది.

### హిమోగ్లోబిన్ తక్కువ ఉండటం

కొన్ని సందర్భాల్లో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం (రక్తహీనత) వల్ల కూడా గుండె స్పందన పెరగవచ్చు. అదేవిధంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నప్పుడు కూడా గుండె వేగంగా కొట్టుకోవడం జరుగుతుంది. ఈ సమస్యలు ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

### జాగ్రత్తలు



ఈ సమస్యలను తగ్గించుకోవాలంటే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం అవసరం. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్ లేదా వ్యాయామం చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ అలవాట్లు పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వరదల నుంచి ఖమ్మం పట్టణాన్ని రక్షించేందుకు రూ.690 కోట్లతో రక్షణ గోడల నిర్మాణం...
- జూన్ నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా పనులు పూర్తి చేయడమే లక్ష్యం..
- రైతుల ప్రయోజనాల కోసం 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు..

**మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన...**

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరం న్యూస్)

ఖమ్మం పట్టణాన్ని వరదల ముంపు నుంచి రక్షించేందుకు చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డు ఎఫ్.సి.ఐ. నుంచి వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ వరకు నిర్మాణంలో ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మున్నేరు వరదల కారణంగా పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఖమ్మం పట్టణాన్ని సురక్షితంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం 690 కోట్ల వ్యయంతో మున్నేరు రక్షణ గోడల నిర్మాణానికి ఆమోదం తెలిపిందన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అధికారులు సమర్థవంతంగా పనిచేసి దాదాపు భూసేకరణ పూర్తి చేశారని తెలిపారు. మరో 240 మీటర్ల మేర భూ సేకరణ పెండింగ్‌లో ఉందని, దానిని కూడా త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూలై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదల సమయంలో మున్నేరు జలాలు పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2027 మార్చి నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా రక్షణ గోడల నిర్మాణం పూర్తయితే ప్రజలకు గణనీయమైన భద్రత కలుగుతుందని, ఆ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఇప్పటివరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట కొనుగోలు చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో భారీ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కొనుగోళ్లు కొనసాగిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు, ఎండల తీవ్రత తదితర కారణాలతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పంట కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. అవసరమైతే సరిహద్దు ప్రాంతాల్లోని గోదాములను కూడా వినియోగిస్తూ ప్రభుత్వం పంట సేకరణ కొనసాగిస్తోందన్నారు. క్వింటాల్‌కు వెయ్యి రూపాయలకు పైగా నష్టం వచ్చినప్పటికీ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని, దేశం మొత్తం కూడా 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగలేదని ఈ అంశాలను గమనించుకోవాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యువతలో పెరుగుతున్న ఆర్థరైటిస్ సమస్యలు.. కారణం ఇదేనా?




యువతలో ఆర్థరైటిస్ సమస్యలు పెరుగుతున్నాయి. దీనికి ముఖ్య కారణం అధిక తీవ్రతతో చేసే వ్యాయామం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఫిట్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో చాలా మంది జిమ్‌లో ఎక్కువగా కఠినమైన వ్యాయామాలు చేస్తారు. కానీ ఇది కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పెంచి, భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### వ్యాయామం మితిమీరితే ప్రమాదం

ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వాకింగ్, తేలికపాటి వ్యాయామాలు మన ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులను తగ్గించడంలో సహాయపడతాయి. కానీ మితిమీరిన వ్యాయామం చేయడం వల్ల కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. క్రాస్‌ఫిట్, హై-ఇంటెన్సిటీ వర్కౌట్స్ వంటి కఠినమైన ఫిట్‌నెస్ ట్రెండ్స్.. మోకాళ్లు, తుంటి, వెన్ను వంటి భాగాలపై ఎక్కువ ఒత్తిడిని పెంచుతాయి. దీని వల్ల గాయాలు, కీళ్ల సమస్యలు, చివరికి ఆర్థరైటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది.

### ఆర్థరైటిస్ అంటే ఏమిటి?

ఆర్థరైటిస్ అనేది కీళ్లలో ఉన్న మృదులాస్థి (కార్టిలేజ్) క్రమంగా అరిగిపోవడం వల్ల వచ్చే వ్యాధి. కీళ్ల నొప్పి, వాపు, కదలికలో ఇబ్బంది దీని లక్షణాలు. ఇది ఎక్కువగా మోకాళ్లు, చేతులు, వెన్నెముకపై ప్రభావం చూపుతుంది.



### యువతలో ఎందుకు పెరుగుతోంది?

అధిక వ్యాయామం

కీళ్లపై పదేపదే ఒత్తిడి

ఊబకాయం

గాయాలు

వ్యాయామం సరిగా చేయకపోవడం

ఈ కారణాల వల్ల చిన్న వయసులోనే ఆర్థరైటిస్ సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### జాగ్రత్తలు

తీవ్రతతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి.

ట్రైనర్ పర్యవేక్షణలోనే జిమ్ చేయాలి.

కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి.

ప్రాసెస్ చేసిన ఫుడ్ తగ్గించాలి.

శరీరానికి విశ్రాంతి ఇవ్వాలి.

## డయాబెటిస్ నరాలను దెబ్బతీస్తుందా?



దేశంలో మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. డయాబెటిస్ ఉన్నవారిలో ఎక్కువగా కనిపించే సమస్యల్లో ఒకటి నరాలు దెబ్బతినడం. దీనిని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువకాలం నియంత్రణలో లేకపోతే నరాలకు నష్టం కలిగే ప్రమాదం ఉంటుంది. అయితే కొన్ని ప్రారంభ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ఈ సమస్యను నియంత్రించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్న చాలా మంది ఈ సమస్య ప్రారంభంలో కనిపించే చిన్న సంకేతాలను గుర్తించలేరు. మొదట ఇవి చాలా తేలికగా కనిపిస్తాయి. కానీ వాటిని నిర్లక్ష్యం చేస్తే, రోజువారీ పనులు చేయడంలో కూడా ఇబ్బందులు కలిగే స్థాయికి చేరవచ్చు.

### డయాబెటిక్ న్యూరోపతి అంటే ఏమిటి?

రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల నరాలకు పోషకాలు అందించే చిన్న రక్తనాళాలు దెబ్బతింటాయి. దీంతో నరాల పనితీరు తగ్గిపోతుంది. ఈ పరిస్థితినే డయాబెటిక్ న్యూరోపతి అంటారు. ఈ సమస్య నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. మొదట చేతులు, కాళ్లలోని నరాలు ప్రభావితమవుతాయి. తరువాత పరిస్థితి మరింత తీవ్రమైతే జీర్ణక్రియ, మూత్ర విసర్జన వంటి శరీర వ్యవస్థలపై కూడా ప్రభావం చూపుతుంది.

### ప్రారంభంలో కనిపించే లక్షణాలు

డయాబెటిక్ న్యూరోపతి మొదటగా చేతులు, కాళ్ల నరాలను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా కాలి వేళ్లలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కాలి వేళ్లలో స్పర్శ తగ్గిపోవడం, జలదరింపు లేదా మంట అనిపించడం, నొప్పి లేదా సూదులతో గుచ్చినట్లు అనిపించడం, క్రమంగా తిమ్మిరి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### సమస్య పెరిగితే కనిపించే లక్షణాలు

డయాబెటిక్ న్యూరోపతి పెరిగేకొద్దీ లక్షణాలు తీవ్రమవుతాయి. గాయాలు త్వరగా మానకపోవడం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం, తీవ్రమైన కాళ్ల నొప్పి, కండరాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యల కారణంగా నిద్రలేమి, కొన్ని సందర్భాల్లో జీర్ణక్రియ, గుండె స్పందన రేటు, రక్తపోటు వంటి శరీర పనితీరుపై కూడా ప్రభావం పడుతుంది.

### డయాబెటిక్ న్యూరోపతి ఎందుకు వస్తుంది?

చాలా కాలం పాటు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం ఈ సమస్యకు ప్రధాన కారణం. అదనంగా కొన్ని ఇతర కారణాలు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు, ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన జీవనశైలి.

### ఎలా నివారించాలి?

డయాబెటిస్ ఉన్నవారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నరాల నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచాలి.

సమతుల్యమైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.

వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా తీసుకోవాలి.

## 'రాకా' నుంచి గ్లింప్స్ రాబోతుందా?..

**అల్లు అర్జున్ మూడు షేడ్స్‌లో కనిపించబోతున్నాడా..!**



'పుష్ప' ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సంగతి తెలిసిందే. తాత్కాలికంగా 'రాకా' పేరుతో ప్రచారంలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఒకటిగా చెప్పబడుతోంది. సినిమాకు సంబంధించిన అధికారిక వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నప్పటికీ, ప్రాజెక్ట్‌పై రోజుకో కొత్త వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను ఈ ఏడాది ఆగస్టులో విడుదల చేసే దిశగా చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోందట.సినిమా ప్రపంచాన్ని, కథ నేపథ్యాన్ని, విజువల్ స్కేల్‌ను పరిచయం చేసే విధంగా ఈ గ్లింప్స్‌ను రూపొందిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అట్లీ తన సినిమాల్లో భారీ విజువల్స్, మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ కథనాలకు పేరుగాంచిన దర్శకుడు. ఈసారి అల్లు అర్జున్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి విజువల్ అనుభూతిని అందించేలా 'రాకా'ను రూపొందిస్తున్నట్లు సమాచారం. అందుకే గ్లింప్స్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాలో అల్లు అర్జున్ పాత్రకు సంబంధించిన ఆసక్తికర వార్త కూడా వైరల్ అవుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం బన్నీ ఈ చిత్రంలో మూడు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నారట. కథలో కీలకమైన మూడు దశలను ప్రతిబింబించేలా ఆయన పాత్ర డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఇప్పటికే షూటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అట్లీ ముందుగా సిద్ధం చేసుకున్న ప్రణాళిక ప్రకారమే చిత్రీకరణ జరుగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. ఇక సంగీత బాధ్యతలను యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన కంపోజ్ చేస్తున్న ట్యూన్స్‌పై చిత్ర యూనిట్ చాలా నమ్మకంగా ఉందని తెలుస్తోంది. సినిమా కథ, విజువల్స్‌తో పాటు సంగీతం కూడా ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గ్లింప్స్ విడుదలపై వస్తున్న వార్తలపై అధికారికంగా క్లారిటీ లేదు. గ్లింప్స్ విడుదలైతే 'రాకా' ప్రపంచం ఎలా ఉండబోతోందో, అట్లీ–బన్నీ కాంబినేషన్ ప్రేక్షకులకు ఎలాంటి సరికొత్త అనుభూతిని అందించబోతోందో తొలి క్లారిటీ వచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## క్యాన్సర్ అని తెలియగానే 'పెద్ది' సినిమా వదిలేద్దామనుకున్నా:

**శివరాజ్‌కుమార్ ఎమోషనల్**



కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ తన క్యాన్సర్ పోరాటం గురించి రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమా ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జూన్ 4న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ కోసం చెన్నై వెళ్లిన ఆయన తనకు క్యాన్సర్ వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవాలని అనుకున్నట్లు వెల్లడించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తనకు కథ చెప్పిన రోజునే తాను రామ్ చరణ్‌తో కూడా మాట్లాడానని, అయితే ఆ తర్వాత 2024లో తనకు క్యాన్సర్ ఉన్నట్లు తేలిందని ఆయన గుర్తుచేసుకున్నారు. వైద్యం కోసం అమెరికా వెళ్లాల్సి రావడంతో సినిమాను క్యాన్సిల్ చేద్దామా అని మేకర్స్‌ను అడిగానని, కానీ దర్శకుడు బుచ్చిబాబు మరియు చిత్రబృందం తన స్థానంలో మరొకరిని రీప్లేస్ చేయడానికి అస్సలు ఒప్పుకోలేదని శివరాజ్‌కుమార్ తెలిపారు. తన కోసమే సినిమాను ఆపి, చాలా కాలం పాటు ఎదురుచూశారని, వారి చూపిన ప్రేమకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞతుడనై ఉంటానని ఈ 64 ఏళ్ల నటుడు ఎమోషనల్ అయ్యారు.ఈ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సైతం శివరాజ్‌కుమార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమాలో శివరాజ్‌కుమార్ చేసిన గెస్ట్ అప్పీయరెన్స్ కోసమే తాను ఈ చిత్రాన్ని పలుమార్లు చూశానని చరణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా కారులో సిగరెట్ కాలుస్తూ వచ్చే స్లో–మోషన్ షాట్ ఒక ఐకానిక్ పర్ఫార్మెన్స్ అని, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ తెరపై ఒక నిప్పుకణంలా ఉంటుందని, ఆయన కళ్లే ఎన్నో భావాలను పలికిస్తాయని కొనియాడారు.2024 డిసెంబర్‌లో అమెరికాలోని మయామిలో శివరాజ్‌కుమార్‌కు మూత్రాశయ క్యాన్సర్ సర్జరీ జరిగింది. ఆ సమయంలో తీవ్ర ఆందోళనకు గురైనప్పటికీ, అభిమానులు మరియు కుటుంబ సభ్యుల మద్దతుతో కోలుకున్నట్లు ఆయన గతంలో తెలిపారు. క్యాన్సర్ కెమోథెరపీ చికిత్స తీసుకుంటూనే ఆయన తన కన్నడ చిత్రం '45' షూటింగ్‌లో కూడా పాల్గొనడం విశేషం. బుచ్చిబాబు సన దర్శకత్వంలో రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ నిర్మించిన 'పెద్ది' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలతో జూన్ 4న థియేటర్లలో విడుదల కానుంది.



## కరుప్పు' బ్లాక్‌బస్టర్.. సినిమాటోగ్రాఫర్ జీకే విష్ణుకు లగ్జరీ కారు గిఫ్ట్ ఇచ్చిన హీరో సూర్య

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్ల క్లబ్‌లో చేరి భారీ వసూళ్లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా సాధిస్తున్న అద్భుతమైన విజయంతో చిత్రబృందం ఎంతో సంతోషంలో ఉంది. ఈ నేపథ్యంలో, సినిమాకు అద్భుతమైన విజువల్స్ అందించిన క్రేజీ సినిమాటోగ్రాఫర్ జీకే విష్ణు (+ఖ ఎఱంఅష్ట్రఅబ)కు హీరో సూర్య ఒక ఖరీదైన లగ్జరీ కారును కానుకగా ఇచ్చి సర్ప్రైజ్ చేశారు.ఈ విషయాన్ని సినిమాటోగ్రాఫర్ జీకే విష్ణు స్వయంగా సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ సూర్యకు కృతజ్ఞతలు తెలిపారు. సూర్య ఇచ్చిన కారు ఫోటోను షేర్ చేస్తూ.. "ఇదంతా దేవుడి దయ! థాంక్యూ సూర్య సార్. మీకు చాలా పెద్ద మనసు ఉంది" అంటూ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. గతంలో 'మెర్సల్', 'బిగిల్', 'జవాన్' వంటి భారీ చిత్రాలకు కెమెరామెన్‌గా పనిచేసిన జీకే విష్ణు, ఇప్పుడు 'కరుప్పు' చిత్రానికి అందించిన విజువల్స్ పట్ల ప్రేక్షకులు మరియు సినీ వర్గాల నుండి ప్రశంసల వర్షం కురుస్తోంది. సినిమా ఘన విజయం సాధించినప్పుడు టాలెంటెడ్ టెక్నీషియన్లను ఈ విధంగా గౌరవించడం సూర్యకు ఉన్న గొప్ప మనసును చాటిచెబుతోందని అభిమానులు కొనియాడుతున్నారు.

## హాలీవుడ్ సినిమాపై బాలీవుడ్ దర్శకుడు సంజయ్ గుప్తా ఆవేదన




కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో మొదటిరోజే వరల్డ్ వైడ్‌గా రూ.950 కోట్ల వసూళ్లను సాధించి హాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్న 'అబ్సెషన్' (ాఎంవంంఱశీఅ) చిత్రంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ గుప్తా.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) నుంచి 'ఎ' (ూా–=ఛ్వస) సర్టిఫికేట్ పొందిన హాలీవుడ్ హర్రర్ చిత్రం 'అబ్సెషన్' (ాఎంవంంఱశీఅ) ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చిత్రాన్ని చూడటానికి మైనర్ పిల్లలు ( 18 ఏండ్ల కంటే తక్కువ) భారీ సంఖ్యలో థియేటర్లకు వస్తున్నారని సంజయ్ గుప్తా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల విడుదలైన ఒక మలయాళ సినిమాను చూసేందుకు తాను థియేటర్‌కు వెళ్లానని, ఆ స్క్రీన్‌లో కేవలం తాను ఒక్కడినే ఉన్నానని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. అయితే అదే థియేటర్‌లోని పక్క స్క్రీన్‌లో ప్రదర్శితమవుతున్న 'అబ్సెషన్' సినిమాకు తన కుమారుడు వెళ్లాడని, అక్కడ థియేటర్ మొత్తం పిల్లలతో నిండిపోయిందని ఆయన తెలిపారు. వారిలో చాలా మంది 18 ఏండ్ల కంటే తక్కువ వయసు వారే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒక సంచలనంగా మారిందని, అయితే 'ఎ' రేటింగ్ ఉన్నప్పటికీ మైనర్లు ఎలా లోపలికి ప్రవేశిస్తున్నారనే దానిపై నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'అబ్సెషన్' చిత్రం తీవ్రమైన హింస మరియు అడల్ట్ కంటెంట్ కారణంగా సెన్సార్ బోర్డ్ నుంచి దాదాపు 38 సెకన్ల కీలక సీన్ల కత్తెరకు గురైనప్పటికీ, సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో థియేటర్ల యాజమాన్యాలు నిబంధనలను సరిగ్గా అమలు చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఏడేళ్ల ప్రేమకు పెళ్లి ముహూర్తం..

**ప్రియాంక జైన్‌తో వివాహంపై క్లారిటీ ఇచ్చిన శివకుమార్**



తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు ఎంతో పరిచయమైన జంటల్లో ప్రియాంక జైన్, శివకుమార్ ఒకరు. 'మౌనరాగం' సీరియల్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ మొదట మంచి స్నేహితులుగా మారి, ఆ తర్వాత ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట ప్రస్తుతం లివ్–ఇన్ రిలేషన్‌షిప్‌లో కూడా కొనసాగుతోంది.వీరి ప్రేమ వ్యవహారం గురించి అభిమానులకు ఎప్పటి నుంచో తెలుసు. దీంతో సోషల్ మీడియాలోనూ, ఇంటర్వ్యూల్లోనూ వీరిద్దరికి తరచూ ఎదురయ్యే ప్రశ్న ఒక్కటే.. "పెళ్లి ఎప్పుడు?" అనే విషయం. తాజాగా ఈ ప్రశ్నకు శివకుమార్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు.ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ ప్రేమ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మాది ఏడేళ్ల ప్రేమ. మొదట ప్రియాంకే నాకు ప్రపోజ్ చేసింది. ఆమె ప్రపోజ్ చేసిన రెండు రోజుల తర్వాత నేను ఓకే చెప్పాను. అప్పటి నుంచి మా బంధం మరింత బలపడింది అని తెలిపారు. లివ్–ఇన్ రిలేషన్‌షిప్‌పై కూడా ఆయన స్పందించారు. మేము కలిసి ఉండటానికి ముందే మా కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నాం. రెండు కుటుంబాలు కూడా మా నిర్ణయాన్ని గౌరవించాయి. వారి అంగీకారంతోనే మేము లివ్–ఇన్‌లో ఉన్నాం అని చెప్పారు. పెళ్లి విషయానికి వస్తే, ప్రస్తుతం ఇద్దరూ కలిసి ఒక ఇంటిని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మా కలల ఇల్లు నిర్మాణంలో ఉంది. అది పూర్తయిన వెంటనే ఈ ఏడాదిలోనే పెళ్లి చేసుకుంటాం. పెళ్లి కోసం ఇప్పటికే కొన్ని ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నాం అని అన్నారు.తమ వివాహాన్ని ఉత్తరాఖండ్‌లోని ఓ పవిత్ర ఆలయంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. యోగి నారాయణ్ ఆలయంలో పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాం. పురాణాల ప్రకారం శివపార్వతుల వివాహం కూడా అక్కడే జరిగినట్లు చెబుతారు. అందుకే ఆ ప్రదేశం మాకు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది అని వివరించారు.ఆలయంలో సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగిన అనంతరం హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే భవిష్యత్తులో నిర్మిస్తున్న ఇంట్లో రెండు కుటుంబాలు కలిసి ఉండేలా ప్రణాళికలు వేసుకున్నామని వెల్లడించారు. నేను నా కుటుంబంతో, ప్రియాంక తన కుటుంబంతో కాకుండా అందరం కలిసి ఒకే ఇంట్లో ఉండాలని కోరుకుంటున్నాం. కుటుంబ బంధాలకు మేము ఎంతో విలువ ఇస్తాం అని శివకుమార్ తెలిపారు.ఇప్పటికే బుల్లితెరపై అభిమాన జంటగా గుర్తింపు పొందిన ప్రియాంక జైన్, శివకుమార్ త్వరలో నిజ జీవితంలోనూ భార్యాభర్తలుగా మారబోతుండటంతో వారి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బాబోయ్ ఏదో అయిపోయింది..



94ఏండ్ల వయసులో ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన విభిన్న కథా చిత్రం 'సింగ్ గీతం'. భారతదేశపు తొలి మ్యూజికల్ ఫాంటసీగా రూపొందిన ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని వైజయంతీ మూవీస్ సమర్పణలో, స్వప్న సినిమా పతాకంపై నాగ్‌అశ్విన్ నిర్మించారు. ఒక దిగ్గజ దర్శకుడు, ఒక లెజెండరీ నిర్మాణ సంస్థ కలిసి రూపొందించిన ఈ చిత్రం ద్వారా అయాన్, అహల్య బమ్రూ, శాలిని కొండేపూడి ప్రధాన పాత్రధారులుగా పరిచయం అవుతున్నారు. జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది.

ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని 'ఏమైంది.. ఏమైంది.. బాబోయ్ ఏదో అయిపోయింది..' అంటూ సాగే పాటను స్టార్ హీరోయిన్ శ్రుతిహాసన్ విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఓ వింత పరిస్థితుల్లో చిక్కుకున్న గ్రామాన్ని పరిచయం చేస్తూ ఓ పజిల్‌గా ఈ పాట సాగింది. ఆ గ్రామంలో సాధారణ సంభాషణలన్నీ పాటగా మారిపోతాయి. ఎందుకలా జరిగిందో అర్థంకాకపోయినా, గ్రామస్తులంతా ఆ పరిస్థితికి అలవాటు పడాల్సొస్తుంది. ప్రశ్నలు, సందేహాలు, ఆశ్చర్యాలన్నీ ట్యూన్స్‌గా మారిపోతూ వినోదాన్ని పంచుతాయి. దేవిశ్రీప్రసాద్ స్వరపరిచిన ఈ పాటను చిత్రంలో నటించిన నటీనటులే ఆలపించడం విశేషం. శ్రీమణి, దేవిశ్రీప్రసాద్, గౌతమ్ చల్లగుల్ల, రత్న శ్రీకర్, శశాంక్ చింతలపూడి కలిసి రాసిన ఈ పాట సినిమాలోని విచిత్ర పరిస్థితిని ప్రజెంట్ చేస్తుంది.

## వైభవ్ చాలా ప్రత్యేకమైన క్రికెటర్.. టెస్టుల్లో ఆడితే చూడాలనుంది..!



భారత క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆటను దిగ్గజ ఆటగాళ్లు వేనోళ్ల పొగుడుతున్నారు. ఐపీఎల్ 19లో వైభవ్ తుఫాన్ ఇన్నింగ్స్‌లు చూసి అతడు నా ఫేవరెట్ క్రికెటర్ అని ప్యాట్ కమిన్స్.. ప్రస్తుతం ప్రపంచంలోనే ఉత్తమ ఆటగాళ్లలో వైభవ్ ఒకడు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చెప్పేశారు. పదిహేనేళ్లకే దునియా మొత్తాన్ని తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడికి క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ప్రశంసలూ దక్కాయి. వైభవ్ చాలా ప్రత్యేకమని, అతడి మణికట్టు మ్యాజిక్ అద్భుతమైని సచిన్ పేర్కొన్నాడు. ప్రపంచ క్రికెట్‌లో వంద శతకాలతో చరిత్ర సృష్టించిన సచిన్ టెండూల్కర్ ఐపీఎల్‌లో దుమ్మురేపిన వైభవ్ సూర్యవంశీని ఆకాశానికెత్తేశాడు. క్రిక్ఇన్ఫో 21వ శతాబ్దపు ఉత్తమ పురుష క్రికెటర్ అవార్డుకు ఎంపికైన సచిన్ మాట్లాడుతూ వైభవ్ చాలా ప్రత్యేకమైన క్రికెటర్ అని చెప్పాడు. వైభవ్ చాలా ప్రత్యేకమైన ఆటగాడు. సహజసిద్ధంగా అతడికి అబ్బిన క్రికెట్ నైపుణ్యాలతో ఎవరూ పోటీపడలేరు. ప్రతిఒక్కరూ సూర్యవంశీ గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. కానీ, నేను అతడి ఆటను గమనిస్తున్నా. ఎంతో గొప్పగా ఆడుతున్నాడు.అతడు బంతిని బాదే సామర్థ్యం మాత్రమే కాదు అతడు మణికట్టును కదిలించే తీరు అద్భుతం. మైదానం నలువైపులా షాట్లు ఆడాలంటే మణికట్టును మెరుపులా కదలించడం కీలకం. వైభవ్ బంతిని బాదడం కాదు.. లైన్ అండ్ లెంగ్త్‌ను అందరికంటే ముందే పసిగడుతున్నాడు. దాంతో, అలవోకగా బంతిని స్టాండ్స్‌లోకి పంపుతున్నాడు అని వైభవ్ ఆటను విశ్లేషించిన సచిన్ అతడిని టెస్టుల్లో చూడాలని ఆశపడుతున్నట్టు చెప్పాడు.'వైభవ్‌ను నేను టెస్టు జెర్సీలో చూడాలనుకుంటున్నా. అలా అనీ తొందరేమీ లేదు. వైభవ్‌ను అతడిలానే ఉండాలని నేను కోరుతున్నా. అయితే.. టెస్ట్?ల్లో అతడు సవాళ్లను ఎలా అధిగమించాలో నేర్చుకుంటాడు. వైభవ్ చాలా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తాడు. టెస్టుల్లో బౌలర్లు విసిరే సవాళ్లకు అతడు ఎలా స్పందిస్తాడో చూడాలనుంది. అంతేతప్ప నేను అతడి సహజ నైపుణ్యాలను తక్కువ చేయడం లేదు. ప్రస్తుతానికి బంతిని సునిశితంగా గమనించి బాదేస్తున్న వైభవ్.. ఆ సిగ్నల్‌లో అంతరాయం ఏర్పడితే కష్టాలు తప్పవు. అప్పుడు అతడికి నిజమైన సవాళ్లు ఎదురవుతాయి. అందుకని అతడిని ఇప్పటిలానే స్వేచ్ఛగా కోరుతున్నా. కాలంలో పాటు అతడు ఆటలోని సవాళ్లను ఎలా అధిగమించాలో నేర్చుకుంటాడు. టెస్టులే కాదు ఏ ఫార్మాట్‌లో వైబవ్ గొప్పగా ఆడుతాడో అందులోనే కొనసాగించాలి. ఈ విషయాన్ని సెలెక్టర్లకు వదిలేస్తున్నా. ఎందుకంటే ప్రతిభావంతుడైన సూర్యవంశీ భవిష్యత్తుకు వారిదే బాధ్యత' అని టెండూల్కర్ వెల్లడించాడు.

### ఆరెంజ్ క్యాప్

పంతొమ్మిదో సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ విజేత ఎవరు? అనేది ఆసక్తి రేపుతోంది. ఎలిమినేటర్, క్వాలిఫయర్ 2లో శతకం చేజార్చుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 776 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ అతడికి గట్టి పోటీ ఇస్తున్నారు. రాజస్థాన్‌పై సెంచరీతో గిల్ ఏడొందల క్లబ్‌లో చేరగా.. అర్ధ శతకంతో మెరిసిన సుదర్శన్ సైతం రేసులోకి దూసుకొచ్చాడు.

## వెంకట్రామ్‌రెడ్డికి స్వర్ణం



హాంకాంగ్: ఆసియా అండర్-20 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ మొగలి వెంకట్రామ్‌రెడ్డి పసిడి పతకంతో మెరిశాడు. ఆదివారం జరిగిన పురుషుల 800మీటర్ల ఫైనల్ రేసును వెంకట్రామ్‌రెడ్డి 1:48:27 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తన వ్యక్తిగత అత్యుత్తమ రికార్డును సవరించుకున్నాడు. నెత్‌సరా దినేత్ లియాంగే(1:49:22సె), అత్సుకి వతనబె(1:49:29సె) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు.సింగపూర్‌లో చిందేశారు!.. సాత్విక్-చిరాగ్‌దే సింగపూర్ ఓపెన్ డబుల్స్ టైటిల్ భారత బ్యాడ్మింటన్ 'డబుల్లెట్స్' సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సరికొత్త చరిత్ర సృష్టించారు. రెండేండ్ల నిరీక్షణకు తెరదించుతూ ఎట్టకేలకు వరల్డ్ టూర్ టైటిల్‌ను గెలచుకున్నారు.

## ఆసియా క్రీడల బెర్తులు ఖరారు.. మూడు పసికూనలకు అవకాశం..!



ఆసియా క్రీడల్లో పోటీపడే మహిళల క్రికెట్ జట్లు ఖరారయ్యాయి. భారత్, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి మేటి జట్లతో చైనా, థాయ్‌లాండ్, మలేషియా తలపడే అవకాశాన్ని దక్కించుకున్నాయి. కౌలాలంపూర్ వేదికగా జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో చివరి మూడు బెర్తులను ఈ మూడు పట్టేశాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో మలేషియా, థాయ్‌లాండ్ ఫైనల్ చేరగా.. చైనా మూడో స్థానంతో ఆసియా క్రీడలకు అర్హత సాధించింది.

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో మే 26 నుంచి మే 31 వరకూ ఆసియా క్రీడల క్రికెట్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ జరిగింది. గ్రూప్ ఏలో మలేషియా, హాంకాంగ్‌పై విజయాలతో థాయ్‌లాండ్ అగ్రస్థానం సాధించింది. గ్రూప్ బీలో ముందున్న నేపాల్.. సెమీఫైనల్లో మలేషియా చేతిలో ఓడింది. ఫైనల్లో తలపడిన మలేషియా, థాయ్‌లాండ్ జట్లకు నేరుగా ఆసియా క్రీడల బెర్తు దక్కింది.

## సింగపూర్‌లో చిందేశారు!..

- సాత్విక్-చిరాగ్‌దే సింగపూర్ ఓపెన్ డబుల్స్ టైటిల్
- ఈ ఘనత సాధించిన భారత తొలి జోడీగా రికార్డురెండేండ్ల వరల్డ్ టూర్ టైటిల్ నిరీక్షణకు తెర





సింగపూర్: భారత బ్యాడ్మింటన్ 'డబుల్లెట్స్' సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సరికొత్త చరిత్ర సృష్టించారు. రెండేండ్ల నిరీక్షణకు తెరదించుతూ ఎట్టకేలకు వరల్డ్ టూర్ టైటిల్‌ను గెలచుకున్నారు. ప్రతిష్టాత్మక సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్ పురుషుల డబుల్స్‌లో తొలిసారి విజేతలుగా నిలిచారు. ఈ ఘనత సాధించిన భారత తొలి జోడీగా సరికొత్త రికార్డు నెలకొల్పారు. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంక్ జోడీ సాత్విక్-చిరాగ్ 18-21, 21-17, 21-16 తేడాతో మూడో ర్యాంక్ ద్వయం ఫజర్ అల్ఫియాన్-ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రి (ఇండోనేషియా)పై అద్భుత విజయం సాధించింది.గంటా 13 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ, భారత జంట పట్టువిడకుండా పోరాడి టైటిల్ ఎగరేసుకుపోయింది. సాత్విక్-చిరాగ్ జంటకు రెండేండ్లలో ఇదే తొలి వరల్డ్ టూర్ టైటిల్. చివరిగా 2024లో థాయిలాండ్ ఓపెన్ గెలిచిన తర్వాత నాలుగు టోర్నీల్లో ఫైనల్ చేరినప్పటికీ రన్నరప్‌గానే నిలిచింది.ఆసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్ చాంపియన్స్ అయిన సాత్విక్-చిరాగ్ కెరీర్‌లో ఇది మూడో సూపర్ 750 టైటిల్ కాగా.. 9వ బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ట్రోఫీ కావడం విశేషం.రెండేండ్ల తర్వాత టైటిల్ గెలవడంతో కాస్త ఉద్వేగానికి లోనయ్యాడు. ఇక్కడికి వచ్చే ముందు మా గత రికార్డుల వల్ల కొంచెం టెన్షన్ పడ్డాం, కానీ ఈ వారం మాకు ఎంతో ప్రత్యేకంగా నిలిచింది.

## బర్త్‌డే ఆనందం ఆవిరి

**నాలుగో రౌండ్‌లో స్వియటెక్ అవుట్**

**షాకిచ్చిన కోస్ట్యుక్ క్వార్టర్స్‌కు జ్వెరెవ్ ఫ్రెంచ్ ఓపెన్**



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో వరుస సంచలనాలు చోటుచేసుకొంటున్నాయి. మొన్న జొకోవిచ్, నిన్న డిఫెండింగ్ చాంపియన్ గాఫ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే, నేడు ఇగా స్వియటెక్ వంతైంది. రోలాండ్ గారో?సలో ఏకంగా నాలుగుసార్లు విజేతగా నిలిచిన పోలెండ్ భామ స్వియటెక్‌కు పుట్టిన రోజున ఉక్రెయిన్ క్రీడాకారిణి మార్టా కోస్ట్యుక్ షాకిచ్చింది. ఆదివారం జరిగిన నాలుగో రౌండ్‌లో 23 ఏళ్ల కోస్ట్యుక్ 7-5, 6-1తో వరుస సెట్లలో మూడో సీడ్ ఇగాపై విజయం సాధించి కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ సీజన్‌లో క్లేకోర్టులపై ఓటమనేదే లేకుండా సాగుతున్న కోస్ట్యుక్‌కిది వరుసగా 16వ విజయం కావడం విశేషం. స్వియటెక్ పరాజయం నేపథ్యంలో ఈసారి ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో కొత్త చాంపియన్ ఆవిర్భవించనుంది. మహిళల డ్రాలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్లేయర్లలో ఎవరూ ఇప్పటివరకు ఇక్కడ విజేతగా నిలవకపోవడం గమనార్హం. అలాగే పురుషుల సింగిల్స్‌లోనూ ఇదే పరిస్థితి. సిన్నర్, జొకోవిచ్ ఓడిపోగా, కార్లోస్ అల్కారజ్ గాయంతో ఈసారి బరిలో దిగలేదు. దాంతో పోటీలో ఉన్న ఆటగాళ్లలో ఎవరూ ఇక్కడ గతంలో సింగిల్స్ టైటిల్ నెగ్గలేదు. ఇతర ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌లో ఏడో సీడ్ ఎలెనా స్విటోలినా 4-6, 6-4, 6-0తో 11వ సీడ్ బెన్సిక్‌ని, ఎనిమిదో సీడ్ మిర్రా ఆంద్రీవా 6-3, 6-2తో టీక్‌మన్‌ని, సిర్‌స్టియా (రొమేనియా) 6-3, 7-6 (4)తో వాగ్ జియుని (చైనా) ఓడించారు. ఇక టైటిల్ ఫేవరెట్, రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ ముందంజ వేశాడు. నాలుగో రౌండ్‌లో జ్వెరెవ్ 7-6 (3), 6-4, 6-1తో జాస్పెర్ జోంగ్ (హాలెండ్)పై నెగ్గి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. మరో ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌లో కెనడాకు చెందిన నాలుగో సీడ్ ఫెలిక్స్ అలియాసిమే 5-7, 6-1, 7-6 (4), 7-6 (1)తో బ్రండన్ నకాషిమాపై నెగ్గాడు.

# ఐపీఎల్‌లో రాయల్ సామ్రాజ్యం

ఒకప్పుడు సూపర్‌స్టార్ల జట్టు.. ఇప్పుడు ఐపీఎల్‌ను శాసించే పవర్‌హౌస్! వ్యక్తిగత రికార్డులకే పరిమితమనే ముద్రను చెరిపేస్తూ.. నిఖార్సైన మ్యాచ్ విన్నర్ల సమష్టి బలంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సరికొత్త చరిత్ర సృష్టించింది. దశాబ్దాలుగా వెంటాడిన 'సూపర్‌స్టార్ సంస్కృతి'కి పూర్తిగా స్వస్తి పలికి, ప్రతి మ్యాచ్‌లోనూ ఒక కొత్త హీరోను పరిచయం చేసిన బెంగళూరు.. ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌కు బ్రేకులు వేసి వరుసగా రెండో ఏడాది ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ముంబై, సీఎస్కేల రికార్డులను సమం చేస్తూ వరుసగా రెండు టైటిళ్లతో లీగ్‌పై తన తిరుగులేని ఆధిపత్యాన్ని చాటింది. 18 ఏండ్ల టైటిల్ నిరీక్షణకు గతేడాది తెరదించిన ఆర్సీబీ ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ట్రోఫీలతో అండర్ అచీవర్స్ నుంచి తిరుగులేని పవర్‌హౌస్‌గా మారడం నిజంగా ఓ అద్భుతం.

గత రెండు దశాబ్దాలుగా ఆర్సీబీ గుర్తింపు అంతా విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ లాంటి కొద్దిమంది వ్యక్తిగత సూపర్‌స్టార్ల చుట్టూనే తిరిగేది. ప్రత్యర్థులకు ఒక సమష్టి జట్టుతో కాకుండా కేవలం కొందరు వ్యక్తులతో ఆడుతున్న భావన కలిగేది. అయితే, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్, హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఆర్సీబీ ఈ సంస్కృతిని పూర్తిగా మార్చేసింది. విరాట్ కోహ్లీ జట్టుకు ప్రధాన బలంగా ఉన్నప్పటికీ, గెలుపు బాధ్యతను అందరికీ వికేంద్రీకరించింది. ఈ సీజన్‌లో ఆడిన 11 మ్యాచ్‌లలో ఏకంగా తొమ్మిది మంది వేర్వేరు ఆటగాళ్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు అందుకోవడమే దీనికి నిదర్శనం. ఒకరిద్దరు పెద్ద ఆటగాళ్లు విఫలమైనా జట్టు కుప్పకూలకుండా మిగతా వారు బాధ్యత తీసుకున్నారు.

### పాటిదార్ కూల్ కెప్టెన్సీ

విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజం నీడలో ఆర్సీబీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రజత్ పాటిదార్ తీవ్ర ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొన్నాడు. మైదానంలో ఎంతో ప్రశాంతంగా ఉంటూ, ఎలాంటి హడావుడి లేకుండా జట్టును నడిపించాడు. బయట వచ్చే విమర్శలు, అనవసర వార్తల ప్రభావం జట్టుపై పడకుండా ఒక కవచంలా నిలిచాడు. మేనేజ్‌మెంట్ వ్యూహాలను మైదానంలో పక్కాగా అమలు చేస్తూనే, మిడిల్ ఆర్డర్‌లో విధ్వంసకర హిట్టర్‌గా మారి ఈ టోర్నమెంట్‌లో ఏకంగా 42 సిక్సర్లు బాదాడు.

### పవర్‌ప్లేలో విరాట్ విశ్వరూపం

ఆర్సీబీ ఆధిపత్యానికి విరాట్ కోహ్లీ బ్యాటింగ్ శైలిలో వచ్చిన వ్యూహాత్మక మార్పు ప్రధాన కారణం. టీ20ల్లో తన స్ట్రైక్ రేట్‌పై గతంలో వచ్చిన విమర్శలకు సమాధానమిస్తూ, కోహ్లీ ఈసారి పవర్‌ప్లేలోనే ప్రత్యర్థులపై విరుచుకుపడే అగ్రెసివ్ బ్యాటర్‌గా మారాడు. తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా 164కు పైగా స్ట్రైక్ రేట్‌తో ఆరంభం నుంచే భారీ షాట్లు




కొడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. దీనివల్ల మిగతా బ్యాటింగ్ ఆర్డర్‌పై ఒత్తిడి పూర్తిగా తగ్గిపోయింది.

### బ్యాటింగ్, బౌలింగ్‌లో సమతూకం

ప్రత్యర్థులను బ్యాటింగ్‌తోనే పూర్తిగా అధిగమించేలా ఆర్సీబీ ఒక భయానక బ్యాటింగ్ విభాగాన్ని నిర్మించింది. హై-రిస్క్, హై-రివార్డ్ విధానాన్ని నమ్ముకుంటూ ప్రతి మ్యాచ్‌లోనూ 200కు పైగా పరుగులు సాధించేలా ప్రణాళికలు రచించింది. బ్యాటింగ్‌లో కోహ్లీతో పాటు టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, కృనాల్ పాండ్యాతో కూడిన లైనప్ జట్టుకు భారీ స్కోర్లను అందించింది. దేశవాళీల్లో అదరగొట్టిన యువ స్టార్ దేవదత్ పడిక్కల్ సైతం తన ఫామ్‌ను ఇక్కడా కొనసాగించాడు. గాయాలు లేదా ఆటగాళ్ల లభ్యత లేకపోవడాన్ని తట్టుకునేలా జట్టు బ్యాకప్‌ను బలంగా ఉంచారు. భారీ ధర పెట్టి కొన్న వెంకటేష్ అయ్యర్‌కు, ఫిల్ సాల్ట్ గాయపడితే తప్ప తుది జట్టులో చోటు దక్కలేదంటే జట్టు సమతూకం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చిన్నస్వామి స్టేడియం లాంటి హై-స్కోరింగ్ మైదానంలో ఆర్సీబీకి బౌలింగ్ ఎప్పుడూ ఒక బలహీనతగా ఉండేది.

కానీ గత మెగా వేలంలోనే మేనేజ్‌మెంట్ తెలివిగా వ్యవహ రించి పటిష్ఠమైన బౌలింగ్ విభాగాన్ని నిర్మించింది. భారత్ వెటరన్ పేసర్ భువనేశ్వర్ స్వింగ్, డెత్ ఓవర్ల నైపుణ్యంతో మెరిశాడు. అతనికి జోష్ హేజిల్‌వుడ్ ఖచ్చితత్వం తోడైంది. వీరితో పాటు జాకబ్ డఫీ, దేశవాళీ పేసర్ రసిఖ్ సలామ్ దార్ వైవిధ్యమైన బంతులతో రాణించారు. కృనాల్ పాండ్యా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రిస్తూ అత్యంత కీలకమైన డిఫెన్సివ్ బౌలర్‌గా మారగా, సుయాష్ స్పిన్ బలం కూడా తోడైంది. ఆండీ ఫ్లవర్ దూకుడు వ్యూహాలకు, మెంటార్, బ్యాటింగ్ కోచ్‌గా దినేశ్ కార్తీక్ తెరవెనుక చేసిన ప్రణాళికాబద్ధమైన కృషి తోడవడంతో జట్టులో గందరగోళం పోయి స్పష్టత వచ్చింది.

### భవిష్యత్తు ఆర్సీబీదే..

ఐపీఎల్‌లో అత్యధిక సార్లు విజేతలైన ముంబై ఇండియన్స్, సీఎస్కే జట్లు ప్రస్తుతం లయ తప్పి నిరాశపరుస్తున్నాయి. 2024లో టైటిల్ గెలిచిన కేకేఆర్ కూడా కీలక ఆటగాళ్లను కోల్పోవడంతో డీలా పడింది. కానీ ఆర్సీబీ మాత్రం నిండా మ్యాచ్ విన్నర్లతో కళకళలాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా ఉంది. ఇటీవల ఆర్సీబీని అమ్మకానికి పెట్టినప్పుడు అత్యధిక రేటు రాగా, ఒకవేళ ఈ ఫైనల్ ముగిసిన తర్వాత గనుక ఆ డీల్ సెట్ అయి ఉంటే, ఈ జట్టు బ్రాండ్ విలువ 20 వేల కోట్లు దాటేదనడంలో ఎలాంటి సందేహం లేదు.

### ఆ ప్రతికూలతలను దాటుకుని..

ఈ సీజన్‌లో ఆర్సీబీకి అత్యంత ప్రతికూల అంశం.. హోం గ్రౌండ్ అడ్వాంటేజ్ పరిమితం అవ్వడం. గత ఏడాది ట్రోఫీ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోవడం, ఆ తర్వాత వచ్చిన ప్రతికూలతలు, విమర్శలు ఆర్సీబీని బాగా వెంటాడాయి. ఈ సీజన్ ఆరంభం వరకూ చిన్నస్వామి స్టేడియంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ సీజన్‌లో కేవలం ఐదు మ్యాచ్‌లను మాత్రమే ఆర్సీబీ చిన్నస్వామిలో ఆడింది. ప్లేఆఫ్స్, ఫైనల్‌ను కూడా సొంతగడ్డపై ఆడే అవకాశం కోల్పోయినా.. అన్ని ప్రతికూలతలను అధిగమించి మరీ కప్పు కొట్టి ఐపీఎల్‌లో తమ ఆధిపత్యాన్ని చాటింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609